**కావలెను**

పలనాడు జ్యోతి తెలుగు పత్రికలో పనిచేయుటకు జిల్లా ఇన్‌చార్జ్‌లు, నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు, మండల రిపోర్టర్లు కావలెను

ఎడిటర్, రామిశెట్టి శ్రీనివాసరావు
సెల్ : 8555001028
పలనాడుజ్యోతి ఏపి స్టేట్ కో-ఆర్డినేటర్
ఎం. భవాని ప్రసాద్
సెల్ : 7730833886

ఎడిటర్ : రామిశెట్టి శ్రీనివాసరావు RNI. No. APTEL/2023/86199

# పలనాడు జ్యోతి

అక్షరమే ఆయుధంగా...

తెలుగు దినపత్రిక

**కావలెను**

పలనాడు జ్యోతి తెలుగు పత్రికలో పనిచేయుటకు నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు, మండల రిపోర్టర్లు కావలెను

ఎడిటర్, రామిశెట్టి శ్రీనివాసరావు
సెల్ : 8555001028
పలనాడుజ్యోతి ఏపి స్టేట్ కో-ఆర్డినేటర్
ఎం. భవాని ప్రసాద్
సెల్ : 7730833886

సంపుటి : 02 సంచిక :116 ఎడిటర్ : రామిశెట్టి శ్రీనివాసరావు, బుధవారం.19.03.2025 పేజీలు :8, వెల : రూ.4

## అమరావతి పున:ప్రారంభం.. ప్రధానికి ఆహ్వానం

అమరావతి, పలనాడు జ్యోతి : అసెంబ్లీలోని ఛాంబర్‌లో మంత్రి నారాయణ, సీఆర్డీఏ అధికారులతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మంగళవారం సమావేశమయ్యారు. రాజధాని పనుల పున:ప్రారంభంపై ప్రధాని నరేంద్ర మోదీ ముందు ఉంచాల్సిన ప్రతిపాదనలపై చర్చిస్తున్నారు. అలాగే ప్రధాని అనుకూల సమయం, అందుబాటులో ఉన్న ముహూర్త సమయాలు తదితర అంశాలపై సీఎం సమావేశమయ్యారు. ప్రధాని కార్యక్రమం కోసం స్థలం ఎంపిక ఇతర అంశాలపైనా సీఎం చర్చిస్తున్నారు. నవనగరాల్లో ఇంకా పనులు ప్రారంభించాల్సినవి ఏంటి, వాటిల్లో ప్రధానితో ఏవి శంకుస్థాపన చేయించాలి అనే అంశాలపై సీఎం నివేదిక తయారు చేయిస్తున్నట్లు తెలుస్తోంది. నేడు, రేపటి ఢిల్లీ పర్యటనలో మోదీని కలిసి రాజధాని అమరావతి పునర్నిర్మాణ పనుల ప్రారంభోత్సవానికి రావాల్సిందిగా ప్రధానిని చంద్రబాబు ఆహ్వానించనున్నారు.

కాగా.. ఇప్పటికే రూ.22 కోట్లకు పైగా అమరావతిలో పనులు చేసేందుకు సోమవారం కేబినెట్ కూడా ఆమోద ముద్ర వేసింది. అదే విధంగా ప్రధాని చేతుల మీదుగానే అమరావతి పనులు పున:ప్రారంభిస్తామని ఇప్పటికే ఓ కార్యక్రమంలో సీఎం ప్రకటించిన విషయం తెలిసిందే. ఇందులో భాగంగా ముహూర్త సమయాన్ని సిద్ధం చేసుకుని ఢిల్లీ వెళ్లాలని సీఎం నిర్ణయించుకున్నారు. అందులో భాగంగానే ఏ సమయం బాగుంటుందనే దానిపైనే ఈ సమావేశంలో ప్రధానంగా చర్చిస్తున్నట్లు తెలుస్తోంది.

ఢిల్లీ షెడ్యూల్ ఇదే...

మరోవైపు ముఖ్యమంత్రి ఢిల్లీ షెడ్యూల్ కూడా ఖరారైంది. మంగళవారం సాయంత్రం 4 గంటలకు అమరావతి నుంచి బయలుదేరి ఢిల్లీ వెళ్లనున్నారు సీఎం.



ఈరోజు రాత్రి ఢిల్లీలో కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ కుటుంబంలో జరిగే వివాహ రిసెప్షన్‌కు హాజరవుతారు. రేపు (మార్చి 19) మధ్యాహ్నం గేట్స్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు బిల్ గేట్స్‌తో ముఖ్యమంత్రి సమావేశంకానున్నారు. విద్య, ఆరోగ్యం, వ్యవసాయం వంటి రంగాల్లో గేట్స్ ఫౌండేషన్ రాష్ట్ర ప్రభుత్వానికి సహకారం అందించనుంది. ఈ అంశాలపై రాష్ట్ర ప్రభుత్వం, గేట్స్ ఫౌండేషన్ ఒప్పందాలు చేసుకోనున్నాయి. 19న సాయంత్రం ముఖ్యమంత్రి చంద్రబాబు ఢిల్లీ నుంచి బయలుదేరి అమరావతికి తిరిగి వస్తారు. 20న అసెంబ్లీ సమావేశాల్లో చంద్రబాబు పాల్గొంటారు. 20వ తేదీ రాత్రికి అమరావతి నుంచి తిరుమలకు వెళ్లనున్న సీఎం.. 21న తిరుమలలో కుటుంబసభ్యులతో కలిసి శ్రీవారి దర్శనం చేసుకుని అనంతరం తిరుగు ప్రయాణం అవుతారు.

## ప్రారంభం అయిన ఎమ్మెల్యే క్రీడా పోటీలు

అమరావతి, పలనాడు జ్యోతి : ఆంధ్రప్రదేశ్‌లో ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల కోసం ప్రత్యేకంగా క్రీడా పోటీలు నిర్వహిస్తున్నారు. ఈ పోటీలు విజయవాడలోని ఇందిరాగాంధీ స్టేడియంలో మూడు రోజుల పాటు జరుగనున్నాయి. క్రికెట్, కబడ్డీ, వాలీబాల్, టెన్నిస్, టేబుల్ టెన్నిస్, అథ్లెటిక్స్ వంటి పలు క్రీడలు ఇందులో ఉంటాయి. ఈ పోటీలను అసెంబ్లీ స్పీకర్ అయ్యన్నపాత్రుడు, డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణ రాజు, మంత్రులు అనిత, నాదెండ్ల మనోహర్ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. సీఎం చంద్రబాబు విజేతలకు బహుమతులు అందజేస్తారు. క్రీడల ద్వారా ఆరోగ్యాన్ని కాపాడటంతో పాటు, ప్రజాప్రతినిధుల మధ్య ఐక్యతను పెంపొందించడమే ఈ పోటీల ఉద్దేశ్యం.

క్రీడా పోటీలను ప్రారంభించిన స్పీకర్, మంత్రులు

ఏపీ అసెంబ్లీ స్పీకర్ అయ్యన్నపాత్రుడు, డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణ రాజు, రాష్ట్ర మంత్రులు అనిత, నాదెండ్ల మనోహర్ ఈ క్రీడా పోటీలను ఘనంగా ప్రారంభించారు. విజయవాడలోని ఇందిరాగాంధీ స్టేడియంలో జరిగిన ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, క్రీడలు శారీరక, మానసిక ఆరోగ్యాన్ని మెరుగుపరచడంతో పాటు ఐక్యతను పెంపొందిస్తాయని పేర్కొన్నారు. ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు పోటీల్లో ఉత్సాహంగా పాల్గొనాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో భారీ స్థాయిలో నిర్వహిస్తున్న ఈ ఈవెంట్



ప్రజాప్రతినిధుల క్రీడా పటిమను ప్రదర్శించే గొప్ప అవకాశంగా మారనుంది.

సంస్థాపన, ఏర్పాట్లపై సమీక్ష

రాష్ట్ర క్రీడల మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, శాప్ చైర్మన్ రవి నాయుడు ఈ క్రీడా పోటీల ఏర్పాట్లను సమీక్షించారు. ఈ పోటీలకు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు విపరీతమైన ఆసక్తి కనబర్చారు. మొత్తం 70% మంది ఎమ్మెల్యేలు తమ పేర్లను నమోదు చేసుకున్నారు.

విజేతలకు సీఎం చంద్రబాబు చేతుల మీదుగా బహుమతులు

ఏపీ సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ప్రస్తుతం ఢిల్లీ పర్యటనలో ఉన్నారు. అయితే, రేపు లేదా ఎల్లుండి వారు ఈ పోటీలకు హాజరయ్యే అవకాశం ఉంది. ముగింపు వేడుకలో సీఎం చంద్రబాబు విజేతలకు బహుమతులు అందజేస్తారు.

13 రకాల క్రీడలు – మేజర్ స్పోర్ట్స్ ఈవెంట్

ఈ క్రీడా పోటీల్లో మొత్తం 13 రకాల క్రీడలు నిర్వహించనున్నారు. వాటిలో క్రికెట్, కబడ్డీ, వాలీబాల్, టెన్నిస్, టేబుల్ టెన్నిస్, త్రోబాల్, టెన్నికాయిట్ వంటి క్రీడలు ప్రధాన ఆకర్షణగా నిలవనున్నాయి. అలాగే, అథ్లెటిక్స్ విభాగంలో పలు ఈవెంట్లు నిర్వహిస్తారు.

పాల్గొంటున్న ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు

ఈ పోటీల్లో పాల్గొనే ప్రజాప్రతినిధుల సంఖ్య కూడా అధికంగా ఉంది. మొత్తం 175 మంది ఎమ్మెల్యేలలో 140 మంది ఈ పోటీల్లో పాల్గొంటుండగా, 58 మంది ఎమ్మెల్సీల్లో 13 మంది తమ పేర్లను నమోదు చేసుకున్నారు. ఇది క్రీడలపై ప్రజాప్రతినిధుల ఉత్సాహాన్ని తెలియజేస్తోంది.

క్రీడల ద్వారా ఐక్యత, ఆరోగ్యంపై దృష్టి

ప్రజాప్రతినిధుల కోసం ప్రత్యేకంగా క్రీడా పోటీలు నిర్వహించడం ఆనందించదగిన పరిణామం. క్రీడల వల్ల శారీరక ఆరోగ్యంగా కాకుండా మానసిక ఉల్లాసం కూడా లభిస్తుంది. అంతేకాకుండా, స్నేహభావాన్ని పెంపొందించేందుకు ఇలాంటి ఈవెంట్లు దోహదపడతాయి.

## పవన్‌ను సమయం కోరిన బొత్స.. ఎందుకంటే

అమరావతి, పలనాడు జ్యోతి : అసెంబ్లీ సమావేశాల్లో అప్పుడప్పుడు ఆసక్తికర సంఘటనలు జరగడం కామన్. అధికార, విపక్ష నేతల మధ్య సరదా సంభాషణలు, సీరియస్ డిస్కషన్‌లు జరుగుతుంటాయి. సభలో ఒకరిపై ఒకరు మాటల యుద్ధాలు చేసుకునే నేతలు.. అసెంబ్లీ ప్రాంగణాల్లో మాత్రం వారి మధ్య చమత్కారాలు, సరదా మాటలు దొర్లుతుంటాయి. అప్పుడప్పుడు పలు సమస్యలపై కూడా డిస్కషన్ చేస్తుంటారు కూడా. ఇప్పుడు ఏపీ అసెంబ్లీలోనూ ఇలాంటి సీనే జరిగింది. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ , మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ మధ్య ఆసక్తికర సంభాషణ జరిగింది. అసెంబ్లీలో ఎమ్మెల్యే, ఎమ్మెల్సీల గ్రూప్ ఫోటో సందర్భంగా వీరిద్దరి మధ్య ఓ అంశం చర్చకు వచ్చింది. ఎలా ఉన్నారు అంటూ డిప్యూటీ సీఎంను బొత్స పలకరించారు. గ్రూప్ ఫోటో అనంతరం తిరిగి వెళుతూ మరోసారి కాసేపు డిప్యూటీ సీఎంతో బొత్స మాట్లడారు. ఢిల్లీ నుంచి వచ్చాక ఎప్పుడు సభకు వస్తారు అని పవన్‌ను బొత్స అడిగారు. ఎప్పుడు వస్తారో చెపితే కొల్లేరులో అటవీ శాఖ సర్వే వల్ల నష్టపోతున్న రైతులు డెలిగేషన్ వచ్చి కలుస్తుందని తెలిపారు. దీంతో ఎప్పుడు వచ్చేది చెబుతానని పవన్ కళ్యాణ్ అన్నారు. ఈ సందర్భంగా కొల్లేరు వాసుల అభ్యర్థనను డిప్యూటీ సీఎంకు దృష్టికి తీసుకొచ్చారు బొత్స. సుప్రీం కోర్టులో కేసు వేయడంతో ఈ నెల 9 నుంచి అటవీశాఖ సర్వే నిర్వమిస్తోందని.. మూడు నెలల్లోగా స్టేటస్ రిపోర్ట్ ఇవ్వాలని గత ఏడాది డిసెంబర్‌లో సుప్రీం కోర్టు ఆదేశించిందని చెప్పారు. రేపు (బుధవారం) సుప్రీం కోర్టులో కొల్లేరు వ్యాజ్యంపై విచారణ జరుగనుందని.. దీంతో అటవీ శాఖ సర్వే వల్ల నష్టపోతున్న రైతుల్లో



ఆందోళన నెలకొందన్నారు. ఈ కారణంగా వారి డేలిగేషన్ వచ్చి కలుస్తారు టైం ఇవ్వాలని బొత్స కోరారు. దీంతో ఢిల్లీ నుంచి రాగానే సమయం ఇస్తామని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ చెప్పారు.

కాగా.. ఫొటో సెషన్ ముగించుకుని పవన్ లోపలికి వెళ్తున్న సమయంలో బొత్స సత్యనారాయణ, వైసీపీ ఎమ్మెల్సీలు ఎదురొచ్చి మరీ డిప్యూటీ సీఎంను కలిశారు. 'బాగున్నారా , ఆరోగ్యం ఎలా ఉంది' అంటూ పవన్‌ను బొత్స పలకరించారు. ఈ సందర్భంగా పవన్ కల్యాణ్, బొత్స సత్యనారాయణ పరస్పరం కరచాలనం చేసుకున్నారు.

## వైవీ సుబ్బారెడ్డి తల్లికి జగన్ నివాళి

అమరావతి, పలనాడు జ్యోతి : వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాజ్యసభ సభ్యుడు వైవీ సుబ్బారెడ్డి మాతృమూర్తి పిచ్చమ్మ మంగళవారం తెల్లవారుజామున తుదిశ్వాస విడిచారు. ఆమె 85 సంవత్సరాల వయస్సులో అనారోగ్య సమస్యలతో బాధపడుతూ ఒంగోలులోని ఒక ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ కన్నుమూశారు. ఆమె మృతితో వైవీ కుటుంబంలో తీవ్ర విషాద ఛాయలు అలముకున్నాయి. పిచ్చమ్మ భౌతికకాయాన్ని బాపట్ల జిల్లా మేదరమెట్లలోని సుబ్బారెడ్డి నివాసానికి తీసుకెళ్లారు. అక్కడ కుటుంబసభ్యులు, బంధువులు, పార్టీ నాయకులు, శ్రేణులు అంతిమ దర్శనం చేసుకున్నారు. ఆమె మృతిపై వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, అనేక మంది ప్రముఖులు సంతాపం వ్యక్తం చేశారు.

జగన్ నివాళి

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి బుధవారం మేదరమెట్లలోని వైవీ సుబ్బారెడ్డి నివాసానికి వెళ్లి పిచ్చమ్మ భౌతికకాయానికి



నివాళులు అర్పించారు. జగన్‌తో పాటు ఆయన తల్లి వైఎస్ విజయమ్మ కూడా కుటుంబాన్ని పరామర్శించారు. జగన్ సుబ్బారెడ్డి కుటుంబ సభ్యులను ఓదార్చి, వారికి ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా జగన్, పిచ్చమ్మ కుటుంబ సభ్యులతో కొద్దిసేపు మాట్లాడారు. మాతృవియోగాన్ని తట్టుకోగలరని భరోసా ఇచ్చారు. కుటుంబసభ్యులను ధైర్యపరిచారు. వైవీ సుబ్బారెడ్డితో జగన్ వ్యక్తిగతంగా మంచి అనుబంధం కలిగి ఉన్న సంగతి తెలిసిందే. పిచ్చమ్మ మరణం ఆయనకు కూడా బాధ కలిగించింది. పిచ్చమ్మ మృతి పట్ల వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ముఖ్యనేతలు, మంత్రులు, ఎమ్మెల్యేలు సంతాపం ప్రకటించారు. పార్టీ నేతలు బొత్స సత్యనారాయణ, పేర్ని నాని, మినిస్టర్ రోజా, శనిభాగవాన్ తదితరులు పిచ్చమ్మ మృతిపట్ల దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ ఆమె ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థించారు. పిచ్చమ్మ అంత్యక్రియలు బుధవారం మధ్యాహ్నం గ్రామంలోనే నిర్వహించనున్నారు. కుటుంబ సభ్యులతో పాటు జగన్ కూడా అంతిమ క్రియల్లో పాల్గొననున్నారు. వైసీపీ శ్రేణులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో ఆమెకు నివాళులర్పించేందుకు అక్కడికి చేరుకుంటున్నారు. పిచ్చమ్మ గ్రామీణ ప్రాంతాల్లో సామాజిక సేవకు ఎంతో ప్రాధాన్యం ఇచ్చారు.

## దీర్ఘకాలిక సమస్యకు పరిష్కారం దిశగా..
## కీలక బిల్లుకు తెలంగాణ అసెంబ్లీ ఆమోదం..

హైదరాబాద్, పలనాడు జ్యోతి : దీర్ఘకాలికంగా ఎటూ తేలకుండా ఉండిపోయిన ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ బిల్లును తెలంగాణ శాసనసభ ఆమోదించింది. గత ఏడాది సుప్రీంకోర్టు తీర్పుతో ఎస్సీ వర్గకరణకు లైన్ క్లియర్ కావడంతో వివిధ రాష్ట్ర ప్రభుత్వాలు ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణను అమలు చేసేందుకు ప్రయత్నాలు ప్రారంభించాయి. తాజాగా తెలంగాణ శాసనసభ ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ బిల్లుకు ఏకగ్రీవంగా ఆమోదం తెలిపింది. ప్రస్తుతం ఎస్సీలకు 15 శాతం రిజర్వేషన్లు అమలవుతుండగా.. వీటిని వివిధ గ్రూపులుగా విభజించి అమలు చేయనున్నారు. ఇప్పటివరకు ఎస్సీ సామాజికవర్గంలో మాల, మాదిగలతో పాటు ఇతర ఉప కులాలందరికీ కలిపి ఈ రిజర్వేషన్లు అమలు చేసేవారు. దీంతో తక్కువ శాతం జనాభా ఉన్న వారు ఎక్కువ ప్రయోజనాలు పొందుతున్నారంటూ అనేక ఉద్యమాలు జరిగాయి. తెలుగు రాష్ట్రాల్లో మాదిగల సంఖ్యకు తగిన విధంగా రిజర్వేషన్లు రావడంలేదంటూ రిజర్వేషన్లను వర్గీకరించాలంటూ ఎమ్మార్పీఎస్ ఓ ఉద్యమాన్ని చేపట్టింది. కొన్ని రాష్ట్రాలు వర్గీకరణను అమలుచేసే ప్రయత్నం చేసినప్పటికీ.. ఆ తర్వాత కోర్టు కేసుల కారణంగా అవి నిలిపివేయాల్సి వచ్చింది. తాజాగా న్యాయస్థాన తీర్పుతో చిక్కుముడి వీడినట్లైంది.

ఏన్నో ఏళ్లుగా..

ఎస్సీలకు రాజ్యాంగబద్ధంగా 15 శాతం రిజర్వేషన్లు అమలవుతున్నాయి. ఈ కోటాలో మాలలే ఎక్కువుగా లబ్ధిపొందుతున్నారంటూ 1970 సంవత్సరంలోనే ఉద్యమం మొదలై.. కాలక్రమేణా తీవ్రరూపం దాల్చింది. జనాభా నిష్పత్తిలో రిజర్వేషన్లు అమలు చేయాలనే డిమాండ్ మాదిగల నుంచి వినిపించింది. విద్య, ఉద్యోగాల్లో మాదిగలు తక్కువుగా ఉన్నారనే డిమాండ్‌తో వర్గీకరణ ఉద్యమం ఊపందుకుంది. మాదిగల పోరాటంతో 1995లో ప్రభుత్వం జస్టిస్ రామచంద్రరాజు కమిషన్‌ను నియమించింది. ఈ కమిషన్ మాదిగల వాదన నిజమేనంటూ 1996లో నివేదికను సమర్పించింది. ఈ నివేదికను ఆధారంగా చేసుకుని 1997 జూన్‌లో అప్పటి తెలుగుదేశం ప్రభుత్వం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 15 శాతం ఎస్సీ రిజర్వేషన్లను ఏ, బీ, సీ, డీగా వర్గీకరిస్తూ జీవో విడుదల చేసింది. 2000 సంవత్సరంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో అప్పటి ప్రభుత్వం ఎస్సీలను వర్గీకరిస్తూ రిజర్వేషన్ల హేతుబద్ధీకరణ చట్టం చేసింది. దీనిని అసెంబ్లీ ఆమోదించగా రాష్ట్రపతి ఆమోదంతో చట్టంగా మారింది. 2004లో దీనిని సుప్రీంకోర్టు కొట్టివేయడంతో చట్టానికి చుక్కు ఎదురైంది. ఎస్సీ కులల జాబితాలో జోక్యం, రిజర్వేషన్ల వర్గీకరణ అధికారం రాష్ట్రప్రభుత్వాలు




లేదని సర్వోన్నత న్యాయస్థానం తేల్చిచెప్పడంతో అప్పటినుంచి ఈ సమస్య పెండింగ్‌లో పడింది. 2024లో సుప్రీంకోర్టు రిజర్వేషన్ల వర్గీకరణ జనాభా ప్రాతిపదికన కల్పించే అధికారం రాష్ట్రాలకు ఉందని తీర్పు ఇవ్వడంతో వివిధ రాష్ట్రప్రభుత్వాలు ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణకు చర్యలు చేపట్టాయి.

తెలంగాణలో..

తెలంగాణ ప్రభుత్వం ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ అమలు కోసం జస్టిస్ షమీమ్ అక్తర ఏక సభ్య కమిషన్‌ను నియమించింది. ఈ కమిషన్ క్షేత్రస్థాయిలో అధ్యయనం చేసి ప్రభుత్వానికి అందించిన నివేదిక ప్రకారం మూడు గ్రూపులుగా విభజించి వర్గీకరణ బిల్లును రాష్ట్ర ప్రభుత్వం తయారుచేసింది. ఎస్సీలో 3.288 శాతంగా ఉన్న వెనుకబడిన 15 కులాలను గ్రూప్-1లో చేర్చి వీరికి 1శాతం రిజర్వేషన్లు కల్పించనున్నారు. మధ్యస్థంగా లబ్ధిపొందిన 62.748 శాతంగా ఉన్న 18 కులాలను గ్రూప్-2లో చేర్చి వీరికి 9శాతం రిజర్వేషన్లు అమలు చేయనున్నారు. మెరుగైన ప్రయోజనం పొంది 33.963 శాతంగా ఉన్న 26 కులాలను గ్రూప్-3లో చేరుస్తూ వీరికి 5శాతం రిజర్వేషన్లు అమలు చేయనున్నారు. వాస్తవానికి జనాభా ప్రాతిపాదికన తమకు 11 శాతం రిజర్వేషన్లను అమలు చేయాలని మాదిగలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినప్పటికీ భవిష్యత్తులో తగాదాలు తలెత్తకుండా ఉండేందుకు ప్రభుత్వం మూడు గ్రూపులుగా వర్గీకరించి బిల్లును ప్రవేశపెట్టగా అసెంబ్లీ ఆమోదించింది.

## 50 ఏళ్లకే పెన్షన్‌పై మంత్రి కీలక ప్రకటన

అమరావతి, పలనాడు జ్యోతి : ఏపీలో అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా టీడీపీ కూటమి ప్రజలకు అనేక హామీలు ఇచ్చింది. సూపర్ సిక్స్ పేరిట మహిళలు, రైతులు, విద్యార్థులు ఇలా అన్ని వర్గాల వారికి సంక్షేమ పథకాలు అమలు చేస్తామని ప్రకటించింది. ఆ మాట ప్రకారమే అధికారంలోకి వచ్చిన తర్వాత టీడీపీ కూటమి ఒక్కొక్క హామీని అమలు చేసుకుంటూ వస్తోంది. ఇక ఎన్నికల సమయంలో 50 ఏళ్లకే సామాజిక భద్రతా పింఛన్లు ఇస్తామని టీడీపీ కూటమి హామీ ఇచ్చింది. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాలకు చెందిన వారికి 50 ఏళ్లకే రూ.4 వేల పింఛను అందజేస్తామని టీడీపీ అధినేత చంద్రబాబు అప్పట్లో మాట ఇచ్చారు. ఆ మేరకు ఎన్నికల మ్యానిఫెస్టోలోనూ ఈ హామీని ప్రస్తావించారు. తాజాగా 50 ఏళ్లకే పింఛన్ గురించి ఏపీ మంత్రి కీలక వ్యాఖ్యలు చేశారు.

50 ఏళ్లకే పింఛన్ హామీ




ఏపీ బడ్జెట్ సమావేశాలు జరుగుతున్న విషయం తెలిసిందే. అటు శాసనసభ, ఇటు శాసనమండలి సమావేశాలు జరుగుతున్నాయి. శాసనసభకు వైసీపీ ఎమ్మెల్యేలు హాజరు కాకపోవటంతో నిస్సారంగా సాగుతున్నాయి. అయితే మండలిలో మాత్రం వైసీపీకి మెజారిటీ ఉండటంతో ప్రశ్నలు, సమాధానాలతో ఆసక్తికరంగా జరుగుతున్నాయి. ఈ క్రమంలోనే 50 ఏళ్లకే పింఛన్ హామీని ఎప్పుడు అమలు చేస్తారంటూ వైసీపీ ఎమ్మెల్సీలు.. ప్రశ్నించారు. రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత పింఛన్లు తీసేశారంటూ వైసీపీ ఎమ్మెల్సీలు ఆరోపించారు. ఈ నేపథ్యంలో వైసీపీ సభ్యుల ప్రశ్నలకు, ఆరోపణలకు మంత్రి కొండపల్లి శ్రీనివాస్ సమాధానం ఇచ్చారు. ఈ క్రమంలోనే 50 ఏళ్లకు పింఛన్ మంజూరుపైనా కీలక వ్యాఖ్యలు చేశారు.

## కృష్ణా నదీ ప్రాజెక్టులపై లడాయి - కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలకు నోటీసులు

న్యూఢిల్లీ, పలనాడు జ్యోతి : కృష్ణానదీ పరివాహక ప్రాజెక్టుపై సుప్రీంకోర్టులో విచారణ జరిగింది. ప్రాజెక్టులన్నీ కేఆర్‌ఎంబీకి అప్పగించాలంటూ 2021 జులై 15న కేంద్రం ఇచ్చిన నోటిఫికేషన్‌ను సవాల్ చేస్తూ తెలంగాణ వేసిన పిటిషన్‌ను మంగళవారంజస్టిస్ అభయ్ ఓకా, జస్టిస్ ఉజ్జల్ భుయాన్‌లతో కూడిన ధర్మాసనం విచారించింది. అంతకు ముందు కృష్ణా నది ప్రాజెక్టుల నుంచి అనధికారికంగా విద్యుత్ ఉత్పత్తి చేస్తూ నీటిని వాడుకుంటున్నారని, అందుకు అనుగుణంగా తెలంగాణ జారీ చేసిన జీఓ రద్దు చేయాలని ఆంధ్రప్రదేశ్ కూడా పిటిషన్ దాఖలు చేసింది. ఈ రెండు పిటిషన్‌లను కలిపి సుప్రీం ధర్మాసనం విచారణ చేపట్టింది. కృష్ణా నదీ ప్రాజెక్టుల అంశంపై తెలంగాణ రాష్ట్రం దాఖలు చేసిన రిట్ పిటిషన్‌ను సుప్రీంకోర్టు ఈరోజు విచారించింది. రెండు వారాల్లో కౌంటర్ దాఖలు చేయాలని కేంద్ర ప్రభుత్వం, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి నోటీసులు జారీ చేసింది. ఈ మేరకు ఆదేశాలు జారీ చేసింది. కౌంటర్లు దాఖలైన వారం రోజుల్లో రిజాయిండర్ ఫైల్ చేయాలని కూడా ఆదేశించింది.

# మహేశ్ బాబు ఔదార్యంతో భారీ సంఖ్యలో ఉచిత గుండె చికిత్సలు

అమరావతి, పలనాడు జ్యోతి : సూపర్ స్టార్ మహేశ్ బాబు తన సినిమాలతోనే కాకుండా తన మానవతా సేవతో కూడా ఎంతో మంది అభిమానులను గెలుచుకుంటున్నారు. చిన్నారుల ఆరోగ్య సంరక్షణ కోసం మహేశ్ బాబు ఫౌండేషన్ ప్రత్యేకంగా పని చేస్తోంది.గుండె సంబంధిత వ్యాధులతో బాధపడుతున్న చిన్నారులకు ఉచితంగా ఆపరేషన్లు చేయిస్తూ,ఎంతో మంది ప్రాణాలను కాపాడుతోంది.ఈ కార్యక్రమం ద్వారా ఇప్పటివరకు 4,500కు పైగా చిన్నారులు ఉచితంగా గుండె శస్త్రచికిత్స చేయించుకున్నారు.ఈ వివరాలను ఆంధ్రా హాస్పిటల్స్ తాజాగా వెల్లడించింది.




పుట్టుకతో గుండె సంబంధిత సమస్యలు ఎదుర్కొంటున్న పేద కుటుంబాల పిల్లలకు ఉచితంగా చికిత్స అందించేందుకు మహేశ్ బాబు ఫౌండేషన్ ఎంతో కృషి చేస్తోంది. తండ్రి కృష్ణ గారి మార్గదర్శనాన్ని అనుసరిస్తూ, సమాజానికి సేవ చేయడం తన బాధ్యతగా భావిస్తున్న మహేశ్ బాబు, గత కొన్నేళ్లుగా ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా కొనసాగిస్తున్నారు. ఈ సేవా కార్యక్రమానికి అభిమానులు పెద్ద ఎత్తున స్పందిస్తున్నారు.

నమ్రతా శిరోద్కర్ గర్భాశయ క్యాన్సర్ టీకా పంపిణీకి

ఇక మహేశ్ బాబు సతీమణి నమ్రతా శిరోద్కర్ కూడా సేవా కార్యక్రమాల్లో ముందుండి నడుస్తున్నారు. మహిళల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని, ఇటీవలే ఆంధ్రప్రదేశ్‌లో మదర్స్ మిల్క్ బ్యాంక్‌ను ప్రారంభించారు. ఇక బాలికలకు గర్భాశయ క్యాన్సర్ నివారణ కోసం ఉచితంగా టీకా అందించే కార్యక్రమాన్ని కూడా మొదలు పెట్టారు. మహేశ్ బాబు చేస్తున్న ఈ సేవా కార్యక్రమాన్ని గమనించిన అభిమానులు సోషల్ మీడియాలో తెగ పోస్టులు పెడుతున్నారు. మన హీరో రియల్ హీరో అంటూ ఆయన సేవలను కొనియాడుతున్నారు. సినిమాల్లో మాత్రమే కాదు, నిజమైన జీవితంలో కూడా మహేశ్ ఒక రియల్ హీరో అంటూ ఫ్యాన్స్ సోషల్ మీడియాలో పోస్టులు చేస్తున్నారు.

# నేడు బిల్ గేట్స్ తో చంద్రబాబు భేటి

**మంగళవారం సాయంత్రం ఢిల్లీకి వెళ్లనున్న చంద్రబాబు,పవన్ కల్యాణ్**
**కేంద్రమంత్రి శివరాజ్ సింగ్ చౌహన్ కుమారుడి రిసెప్షన్‌కు హాజరు**
**రాత్రికి ఇద్దరు అక్కడే బస**
**సోమవారం ఉదయం బిల్ గేట్స్ తో చంద్రబాబు భేటి**
**విద్య, ఆరోగ్యం, వ్యవసాయ రంగాలపై చర్చ**
**గేట్స్ ఫౌండేషన్ సాయం కోరనున్న చంద్రబాబు**
**మోదీని అమరావతికి ఆహ్వానించనున్న చంద్రబాబు**



అమరావతి, పలనాడు జ్యోతి బీ ఢిల్లీకి ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ వెళ్లనున్నారు. సాయంత్రం 4.30కు విజయవాడ నుంచి ఢిల్లీ పర్యటనకు బయల్దేరనున్నారు. సాయంత్రం 6.30కి సీఎం, డిప్యూటీ సీఎం ఢిల్లీ చేరుకోనున్నారు. రాత్రి 7 గంటలకు ఢిల్లీలో కేంద్రమంత్రి శివరాజ్ సింగ్ చౌహన్ కుమారుడి రిసెప్షన్‌కు హాజరవుతారు. ఈరోజు రాత్రికి ఇద్దరు ఢిల్లీలోనే బస చేస్తారు.

బిల్ గేట్స్ తో చంద్రబాబు

ఇక మర్నాటి ఉదయం బిల్ గేట్స్ ఫౌండేషన్ ఛైర్మన్ బిల్ గేట్స్ తో చంద్రబాబు భేటి కానున్నారు.. విద్య, ఆరోగ్యం, వ్యవసాయ రంగాలలో ఫౌండేషన్ ద్వారా సాయం చేయాలని చంద్రబాబు కోరనున్నారు. అనంతరం ప్రధాని మోడీని చంద్రబాబు కలువనున్నారు.. అమరావతి పునఃప్రారంభానికి ప్రధానిని సీఎం ఆహ్వానించనున్నారు. రాజధాని నిధులతో పాటు పలు అంశాలపై ప్రధానితో చంద్రబాబు చర్చించనున్నారు. అలాగే పవన్,చంద్రబాబులు పలువురు కేంద్ర మంత్రులను కలువనున్నారు.. అనంతరం బుదవారం రాత్రికి ఈ ఇద్దరు నేతలు బయలుదేరి అమరావతికి రానున్నారు.

20వ తేదిన కుటుంబ సమేతంగా తిరుమలకు..

ఇది ఇలా ఉంటే 20 వ తేది రాత్రి కుటుంబ సభ్యలలో కలసి తిరుమలకు వెళ్లనున్నారు.. 21న మనవడు మనువడు దేవాన్ష్ పుట్టినరోజు సందర్భంగా శ్రీవారిని దర్శించుకోనున్నారు. ఈ సందర్భంగా తిరుమల నిత్యాన్నదాన పథకానికి ఒక రోజుకు అయ్యే ఖర్చు రూ.44 లక్షలను తిరుమల శ్రీవారికి విరాళం ఇవ్వనున్నారు చంద్రబాబు, లోకేష్ కుటుంబసభ్యులు.

# పడిపోతున్న ఉల్లి ధరలు - రైతుల ఆందోళన



కర్నూలు,పలనాడు జ్యోతి : నిన్నమొన్నటి వరకు రైతన్నలను కాస్త ఆదుకున్న ఉల్లి నేడు కన్నీరు పెట్టిస్తోంది. అన్ని వ్యవసాయ ఉత్పత్తుల బాటలోనే రోజురోజుకూ ఉల్లి ధర పతనం అవుతోంది. అమాంతం పడిపోయిన ఉల్లి రేట్లతో భారీగా నష్టపోతున్నామని రైతన్నలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కర్నూలు వ్యవసాయ మార్కెట్లో గత కొంతకాలంగా మిర్చి, కంది, వాము, వేరుశెనగ తదితర పంటలకు గిట్టుబాటు ధరలు లేక రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. ఉల్లి పంటకు మొన్నటి వరకు స్థిరంగా గిట్టుబాటు ధర లభించింది. ఇదే ధరలు కొనసాగుతాయని ఆశించిన రైతుకు తీవ్ర నిరాశే ఎదురైంది. గత వారం రోజుల నుంచి ధరల పతనం ప్రారంభమైంది. ప్రస్తుతం సగానికి పైగా ధరలు పడిపోవటంతో రైతన్నలు దిక్కుతోచని స్థితిలో పడ్డారు. కర్నూలు మార్కెట్కు రోజూ 700 నుంచి 1000 క్వింటాళ్ల ఉల్లి దిగుబడులు వస్తున్నాయి. క్వింటా ధర అత్యధికంగా 14 వందలు, కనిష్ఠ ధర రూ. 300 నుంచి రూ. 500 వరకు పలుకుతోంది. దీంతో కనీసం పెట్టుబడులు సైతం రావటం లేదని రైతులు ఆవేదన చెందుతున్నారు. కర్నూలు జిల్లాలో ఎండ తీవ్రత అధికంగా ఉండటంతో ఉల్లి దిగుబడులు త్వరగా పాడవుతున్నాయి. మరోవైపు డిమాండ్ లేక పశ్చిమ బెంగాల్, బంగ్లాదేశ్లకు ఎగుమతులు దాదాపు ఆగిపోయాయి. మహారాష్ట్ర నుంచి నాణ్యమైన ఉల్లిగడ్డలు అధికంగా వస్తుండటంతో వాటితో కర్నూలు ఉల్లి పోటీపడలేకపోతోంది. ఫలితంగా ఉల్లి ధరలు పడిపోతున్నాయని అధికారులు భావిస్తున్నారు. ధరల పతనం ఇదే విధంగా కొనసాగితే సాగు చేసే పరిస్థితి ఉండదంటున్న రైతులు ప్రభుత్వమే తమను ఆదుకోవాలని కోరుతున్నారు. రైతుకు ఏం మిగిలే పరిస్థితి లేదు. లక్షన్నర పెట్టుబడులు పెట్టాం. పావు వంతు కూడా దిగుబడి వచ్చే పరిస్థితి లేదు. వచ్చిన పంటకు ధర లేకపోవడంతో మరో సారి పంట సాగు చేసే అవకాశం కనిపించడం లేదు. ప్రభుత్వమే మమ్మల్ని ఆదుకోవాలి.' –రైతులు

'రెండు రోజుల నుంచి ధరలు పడిపోయాయి. ఎండ కారణంగా వేడికి ఉల్లి దెబ్బతింటుంది. ఎక్స్పోర్ట్కు కూడా ఇబ్బందులు ఏర్పడుతున్నాయి. మొత్తంగా చూసుకున్నట్లైతే గతేడాది కంటే ఈ సంవత్సరం ధరలు కాస్త మెరుగ్గానే ఉన్నాయి.' – జయలక్ష్మి, కర్నూలు వ్యవసాయ మార్కెట్ కార్యదర్శి

# ఏపీలోనూ "ఉచిత విద్యుత్" - వారికి 500యూనిట్లు ఫ్రీ - క్యాబినెట్ ఆమోదం -



అమరావతి, పలనాడు జ్యోతి : రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం మరి కొన్ని కీలక నిర్ణయాలు తీసుకుంది. ఈ మేరకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధ్యక్షతన జరిగిన క్యాబినెట్ భేటీలో కీలక అంశాలపై చర్చ జరిగింది. వైయస్ఆర్ జిల్లా పేరును వైయస్ఆర్ కడప జిల్లాగా మారుస్తూ మంత్రి మండలి నిర్ణయం తీసుకుంది. అదే విధంగా చేనేత కార్మికుల ఇళ్లకు 200 యూనిట్లు, మర మగ్గాల కు 500 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ ఇచ్చేందుకు ఆమోదం తెలిపింది.

ప్రస్తుతం ఎస్సీ, ఎస్టీలకు ఉచిత విద్యుత్ అందిస్తుండగా చేనేత కార్మికులను ఆదుకోవాలనే ఉద్దేశంతో వారికి కూడా ఉచిత విద్యుత్ పథకం అమలు చేయాలని మంత్రి మండలి తీర్మానించింది. చేనేత మగ్గాలకు 200 యూనిట్లు, మర మగ్గాలకు 500 యూనిట్ల వరకూ ఉచిత విద్యుత్ అందించనున్నారు.

ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన సచివాలయంలో కేబినెట్ భేటీ నిర్వహించగా ఈ సమావేశంలో ఉపాధ్యాయుల బదిలీల నియంత్రణ చట్ట సవరణ బిల్లుకు ఆమోదం తెలిపారు. అదే విధంగా అమరావతిలో భూ కేటాయింపులపై క్యాబినెట్ సబ్కమిటీ నిర్ణయాలకు మంత్రివర్గం ఆమోదం లభించింది. ఎస్సీ వర్గీకరణ అంశంపైనా కేబినెట్ భేటీలో చర్చకు రాగా ఇటీవల రాజీవ్‌రంజన్ మిశ్రా కమిషన్ ప్రభుత్వానికి అందించిన నివేదికకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది.

మరిన్ని కేబినెట్ నిర్ణయాలు..

నంబూరులో వీవీఐటీయూకు ప్రైవేటు యూనివర్సిటీ హోదా, అనంతపురం, సత్యసాయి జిల్లాల్లో రెన్యూవబుల్ ఎనర్జీ ప్లాంట్ల ఏర్పాటుకు క్యాబినెట్ ఆమోదం తెలిపింది. పలు సంస్థలకు భూ కేటాయింపులతో పాటు వైఎస్సార్ తాడిగడప మున్సిపాలిటీ పేరు ఇకపై తాడిగడప మున్సిపాలిటీగా మార్పు చేస్తూ కేబినెట్ నిర్ణయించింది.

ముఖ్యమంత్రి కార్యాలయంలో ముగ్గురు ఫొటోగ్రాఫర్లు, వీడియోగ్రాఫర్ల పోస్టులకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. బుడగజంగాలతో పాటు మరో కులాన్ని షెడ్యూల్డ్ క్యాస్ట్ జాబితాలో చేర్చేందుకు తీర్మానం చేయాలని క్యాబినెట్ నిర్ణయించింది.

విశాఖ నగరంతో పాటు అమరావతి, తిరుపతిలో లులు మాల్స్ ఏర్పాటుకు ఆ సంస్థ సానుకూలత వ్యక్తం చేసిందని సీఎం చంద్రబాబు నాయుడు వెల్లడించారు. 2014–19లో అప్పటి టీడీపీ ప్రభుత్వం చొరవ ఫలితంగా విశాఖలో లులు మాల్ ఏర్పాటుకు అంతా సిద్ధమైంది. సాగరతీరంలో ప్రభుత్వం స్థలం కేటాయించగా ఆ తర్వాత అధికారంలోకి వచ్చిన వైఎస్సార్సీపీ ప్రభుత్వం స్థలాన్ని స్వాధీనం చేసుకుని నిరాకరించింది. దీంతో లులూ యాజమాన్యం పొరుగు రాష్ట్రంలో మాల్ ఏర్పాటు చేసింది. ఇప్పుడు కూటమి అధికారంలోకి రావడంతో మళ్లీ రాష్ట్రానికి వచ్చేందుకు లులు సంస్థ సంసిద్ధత వ్యక్తం చేసింది.

## 'అమెరికా ఫస్ట్' పాలసీ అర్థం అమెరికా మాత్రమే అని కాదు : తులసీగబ్బర్డ్

న్యూఢిల్లీ :పలనాడు జ్యోతి:అమెరికా అధ్యక్షులు ట్రంప్ 'అమెరికా ఫస్ట్' పాలసీ అర్థం అమెరికా మాత్రమే అని తప్పుగా అర్థం చేసుకోకూడదని అమెరికా డైరెక్టర్ ఆఫ్ నేషనల్ ఇంటెలిజెన్స్ తులసి గబ్బర్డ్ మంగళవారం వ్యాఖ్యానించారు. రైసినా డైలాగ్ సమావేశంలో ఆమె మాట్లాడుతూ.. భారత్–అమెరికా సంబంధాన్ని విస్తరించడంలో చాలా అవకాశం ఉందని అన్నారు. గత నెల వాషింగ్టన్ డిసిలో జరిగిన సమావేశంలో ప్రధాని మోడీ, ట్రంప్‌లు ద్వైపాక్షిక సంబంధాలను బలోపేతం చేసే అంశాలపై దృష్టిసారించారని అన్నారు. ఈ సమావేశాన్ని ఇద్దరు పాతస్నేహితుల పున:కలయికగా అభివర్ణించారు.ట్రంప్ అమెరికా ఫస్ట్ పాలసీ మాదిరిగానే, ప్రధాని మోడీ ఇండియా ఫస్ట్ అనే పాలసీకి కట్టుబడి ఉన్నారని అన్నారు. అమెరికా ఫస్ట్ అంటే అమెరికా మాత్రమే అని తప్పుగా అర్థం చేసుకోకూడదని తులసి గబ్బర్డ్ అన్నారు.

# ఉపాధి హామీ చట్టాన్ని నీరుకార్చిన మోడీ ప్రభుత్వం : సోనియా గాంధీ



న్యూఢిల్లీ :పలనాడు జ్యోతి:జాతీయ ఉపాధి హామీ చట్టాన్ని (ఎంజిఎన్ఆర్ఇజిఎ) మోడీ ప్రభుత్వం నీరుకార్చిందని కాంగ్రెస్ నేత, రాజ్యసభ ఎంపి సోనియా గాంధీ మండిపడ్డారు. మంగళవారం రాజ్యసభలో జీరో అవర్‌లో సోనియాగాంధీ ఉపాధి హామీ చట్టంపై మాట్లాడారు. మోడీ ప్రభుత్వం ఈ చట్టానికి బడ్జెట్ కేటాయింపులు నిరంతరం తగ్గిస్తోందని దుయ్యబట్టారు. ఎంజిఎన్ఆర్ఇజిఎకి నిధులు తగ్గించడం ద్వారా ఈ స్కీమ్‌ను క్రమపద్ధతిలో అణగదొక్కేందుకు కేంద్ర ప్రభుత్వం తీవ్రంగా ప్రయత్నిస్తోందని ధ్వజమెత్తారు. చాలా కాలంగా ఈ పథకానికి కేవలం రూ.86వేల కోట్లు మాత్రమే కేటాయించారని, దాని బడ్జెట్ రూ.4000 కోట్లు తగ్గించారని తెలిపారు. ప్రస్తుత కేటాయింపుల్లో దాదాపు 20 శాతం నిధులు గతంలో పెండింగ్‌లో ఉన్న బకాయిలను క్లియర్ చేయడానికే ఉపయోగించారని అన్నారు. మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ నేతృత్వంలో యుపిఎ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ చట్టం గ్రామీణ భారతదేశానికి రక్షణ కవచంగా నిలిచిందన్నారు. ప్రస్తుతం ఈ చట్టం అనేక సవాళ్లను ఎదుర్కొంటుందని ఆవేదన వ్యక్తం చేశారు. వేతన చెల్లింపులు, వేతన రేట్లలో తరచుగా జరిగే జాప్యాలు ద్రవ్యోల్బణాన్ని తగ్గించడానికి కూడా సరిపోవన్నారు. పథకాన్ని కొనసాగించడానికి బడ్జెట్ కేటాయింపులను పెంచాలని, సకాలంలో కూలీలకు డబ్బులు చెల్లించడంతో పాటు రోజువారీ కనీస వేతనాన్ని రూ.400కు పెంచాలని డిమాండ్ చేశారు. ఆధార్ ఆధారిత చెల్లింపు వ్యవస్థను, నేషనల్ మొబైల్ మానిటరింగ్ వ్యవస్థను రద్దు చేయాలన్నారు. పనిదినాలను సైతం 100 నుంచి 150కి పెంచాలని మోడీ ప్రభుత్వానికి సూచించారు. గ్రామీణ కుటుంబాలకు గౌరవప్రదమైన ఉపాధి, ఆర్థిక భద్రతను అందించడానికి ఈ చర్యలు వెంటనే చేపట్టాల్సిన అవసరం ఉందని అన్నారు.

# 'నవభారతదేశం'లో ఎల్ఒపికి మాట్లాడే అనుమతి లేదు



న్యూఢిల్లీ:పలనాడు జ్యోతి: ప్రజాస్వామ్య దేశంలో లోక్‌సభ ప్రతిపక్ష నేత (ఎల్ఒపి)ని పార్లమెంటులో మాట్లాడేందుకు అనుమతించాలని కానీ 'నవ భారతదేశం'లో వారికి అనుమతి ఇవ్వబడదని రాహుల్‌గాంధీ విమర్శించారు. పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల్లో భాగంగా మంగళవారం ఉదయం లోక్‌సభలో మహాకుంభమేళాపై ప్రధాని మోడీ ప్రకటన చేశారు. మహాకుంభమేళా ఒక మైలురాయి అని, ఈ ప్రకటనపై ప్రతిపక్షాలు నిరసన వ్యక్తం చేయడంతో లోక్‌సభ కొద్ది సేపు వాయిదా పడింది. పార్లమెంట్ ఎదుట మీడియాతో రాహుల్ గాంధీ మాట్లాడారు. జనవరి 29న ప్రయాగ్‌రాజ్‌లోని కుంభమేళాలో జరిగిన తొక్కిసలాటలో ప్రాణాలు కోల్పోయిన వారికి నివాళులర్పించాలని ప్రధాని మోడీకి సూచించారు. ఈ అంశాన్ని సభలో కూడా మాట్లాడాలనుకుంటున్నానని అన్నారు. ప్రధాని ప్రకటనకు తాను మద్దతు ఇవ్వాలనుకున్నానని, కుంభమేళా మన సంప్రదాయం, చరిత్ర, సంస్కృతి అని అన్నారు. అయితే కుంభమేళా తొక్కిసలాటలో ప్రాణాలు కోల్పోయిన వారికి ప్రధాని నివాళులర్పించలేదని కూడా ఫిర్యాదు వచ్చిందని అన్నారు. మరో విషయం కుంభమేళాకు వెళ్లిన యువతకు ప్రధాని ఉపాధి చూపాలని, వారికి ఉపాధి అవసరమని అన్నారు. ఉపాధి అంశంపై కూడా ప్రధాని ప్రకటన చేయాల్సి వుందని రాహుల్ గాంధీ పేర్కొన్నారు. మీకు మాట్లాడేందుకు అనుమతి లేదా అన్న మీడియా ప్రశ్నకు సమాధానమిస్తూ.. ప్రజాస్వామ్య నిర్మాణం ప్రకారం ఎల్ఒపిని మాట్లాడేందుకు అనుమతించాలని, కానీ అనుమతి ఇవ్వబడదని, ఇది నవ భారతదేశమని అన్నారు. వయనాడ్ కాంగ్రెస్ ఎంపి ప్రియాంక గాంధీ కూడా ఈ అంశంపై స్పందించారు. ఈ అంశంపై ప్రతిపక్షాలకు కూడా అభిప్రాయాలు ఉన్నాయని, వారు తమ అభిప్రాయాలను వ్యక్తం చేయడంలో ఎటువంటి అడ్డంకులు ఉండకూడదని అన్నారు.

# పెరూలో నెలరోజుల పాటు అత్యయిక పరిస్థితి



లిమా :పలనాడు జ్యోతి: పెరూ రాజధాని లిమాలో నెలరోజుల పాటు అత్యయిక పరిస్థితి విధించినట్లు అధ్యక్షులు డినా బోలువార్టే ప్రకటించారు. ఆదివారం ప్రముఖ గాయకుని హత్యకు నిరసనగా చేపట్టిన ఆందోళనలు ఉద్రిక్తతకు దారితీశాయి. రాజధాని సహా పలు ప్రాంతాల్లో పోలీసులతో పాటు అదనపు బలగాలను మోహరించాల్సిందిగా ఆదేశించింది. సెప్టెంబర్, డిసెంబర్ మధ్య హింసను అరికట్టేందుకు బోలువార్టే ప్రభుత్వం అత్యయిక పరిస్థితిని విధించిన సంగతి తెలిసిందే.

అత్యయిక పరిస్థితి 30 రోజులు కొనసాగుతుందని అధ్యక్షులు డినా బోలువార్టే సోమవారం జారీ చేసిన ఉత్తర్వులు పేర్కొన్నాయి. ప్రభుత్వ అధికారుల సమావేశం, అసెంబ్లీ నిర్వహణ స్వేచ్ఛ సహా ఇతర హక్కులపై ఆంక్షలు విధించినట్లు తెలిపింది. ఎలాంటి ఉత్తర్వులు లేకుండా పోలీసులు మరియు సైన్యం ప్రజలను అదుపులోకి తీసుకోవచ్చని పేర్కొంది.

ఇటీవలి కాలంలో పెరూలో హత్యలు, హింసాత్మక దోపిడీలు, బహిరంగ ప్రదేశాలపై దాడులు పెరిగాయి. జనవరి 1 నుండి మార్చి 16 వరకు 459 హత్యలు జరిగినట్లు పోలీసులు ఒక నివేదికలో పేర్కొన్నారు. ఒక్క జనవరి నెలలోనే 1,909 దోపిడీలు జరిగినట్లు తెలిపింది. గత శనివారం లిమాలోని ఒక రెస్టారెంట్‌లో జరిగిన పేలుడులో 11 మంది గాయపడ్డారు. కుంబియా బ్యాండ్ అర్మోనియా 10 ప్రధాన గాయకుడు పాల్‌ఫ్లోర్స్ మార్చి 16 (ఆదివారం) హత్యకు గురయ్యారు. లిమాలో కచేరీ తర్వాత పాల్‌ఫ్లోర్స్, అతని బ్యాండ్ ప్రయాణిస్తున్న బస్సుపై దుండగులు కాల్పులు జరిపారు. ఈ కాల్పుల్లో పాల్‌ఫ్లోర్స్ మరణించారు.

హింసాత్మక ఘటనలను అరికట్టడంలో విఫలమయ్యారంటూ అంతర్గత మంత్రి జువాన్ జోస్ శాంటివానెజ్‌పై అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టాలని కాంగ్రెస్‌లో ప్రతిపక్ష సభ్యులు నిర్ణయించారు ఈ వారం చివర్లో జరిగే కాంగ్రెస్ ప్లీనరీలో ఓటింగ్ గురించి చర్చించే అవకాశం ఉంది.

# లోక్‌సభ నుండి డిఎంకె వాకౌట్



న్యూఢిల్లీ : పలనాడు జ్యోతి: డీలిమిటేషన్ అంశంపై చర్చకు అనుమతించకపోవడంతో మంగళవారం లోక్‌సభ నుండి డిఎంకె వాకౌట్ చేసింది. సభ సమావేశమైన వెంటనే, ప్రశ్నోత్తరాల సమయంలో డీలిమిటేషన్ అంశాన్ని లేవనెత్తడానికి డిఎంకె సభ్యులు ప్రయత్నించారు. ప్రశ్నోత్తరాల సమయం తర్వాత వారిని మాట్లాడటానికి అనుమతిస్తామని లోక్‌సభ స్పీకర్ ఓంబిర్లా అన్నారు. అయితే ఆ అంశాన్ని లేవనెత్తేందుకు సమయం ఇవ్వలేదని డిఎంకె ఎంపి కనిమొళి పేర్కొన్నారు. తమిళనాడు ఆందోళనలపై కేంద్ర ప్రభుత్వం స్పందించలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. డిఎంకె ఎంపిలు లోక్‌సభ నుండి వాకౌట్ చేశారు.

# కోవూరు ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి చొరవతో నీటి సమస్యకు పరిష్కారం



కొడవలూరు ( పలనాడు జ్యోతి) మార్చి 18 శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా కోవూరు నియోజకవర్గం కొడవలూరు మండలం పాత వంగల్లు ప్రజలు సహాయం అడగగానే కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి చొరవతో ప్రజల నీటి సమస్యకు పరిష్కారం దొరికింది. కొడవలూరు మండలంలోని పాతవంగల్లు పంచాయతీ వడ్డిపాలెం గ్రామంలో ప్రజలు నీటి సమస్యతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. డ్రైనేజీ పైపులు, తాగునీటి పైపులు ఒకే ప్రాంతం నుంచి వెళ్లడంతో తాగునీటి పైపులు డ్యామేజ్ అయ్యాయి. దాంతో డ్రైనేజీ నీరు తాగు నీటితో కలవడం వల్ల గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు పడేవారు. ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి.. సత్వరమే స్పందించి గ్రామంలో ప్రజలకు స్వచ్ఛమైన నీరు అందించాలని అధికారులను ఆదేశించారు. దాంతో స్పందించిన అధికారులు డ్రైనేజీ వెళ్లేందుకు ప్రత్యేక పైపులు ఏర్పాటు చేశారు. తాగునీటి పైపులకు మరమ్మతులు చేయించి తాగునీటి సమస్యకు పరిష్కారం చూపారు. దాంతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. తమ సమస్యపై వెంటనే స్పందించి పరిష్కరించిన ఎంఎల్ఏ ప్రశాంతి రెడ్డి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు

# ఓటర్ల సంఖ్య 1200 దాటితే బైఫర్ కేషన్ చేస్తాం



సత్యవేడు పలనాడు జ్యోతి నియోజకవర్గ ఎలక్ట్రో రిటర్నింగ్ అధికారి రోస్ మాండ్ పోలింగ్ కేంద్రాలకు సంబంధించి ఓటర్ల సంఖ్య 1200 దాటితే బైపర్ కేషన్ చేసుకోవడానికి అవకాశం ఉన్నట్టు తిరుపతి జిల్లా సత్యవేడు నియోజకవర్గం ఎలక్ట్రో రిటర్నింగ్ అధికారి,భూసంరక్షణ ప్రత్యేక డిప్యూటీ కలెక్టర్ రోస్ మాండ్ చెప్పారు. మంగళవారం స్థానిక రెవెన్యూ కార్యాలయంలో ఇంచార్జ్ తహసిల్దార్ రాజశేఖర్ ఆధ్వర్యంలో ఓటర్ల నమోదు,తొలగింపు,పోలింగ్ కేంద్రాలు తదితరాంశాలపై వివిధ రాజకీయ పక్షాలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఈఆర్వో రోస్ మాండ్ మాట్లాడుతూ నియోజకవర్గంలో ప్రస్తుతం రెండు లక్షల 14 వేల 992 ఓటర్లు ఉన్నట్టు పేర్కొన్నారు. ఇందులో పురుషులు ఒక లక్ష 4 వేల 146 కాగా,మహిళలు ఒక లక్ష పదివేల 835 మంది ఉన్నారన్నారు. ఈ నేపథ్యంలో 76,418 కుటుంబాలు నియోజకవర్గ స్థాయిలో ఉన్నట్టు ఆమె చెప్పారు. ప్రస్తుతానికి ఓటర్ల సంఖ్య 1200 దాటినవి బుచ్చినాయుడు కండ్రిక మండలం వెస్ట్ వరవత్తూరు, వరదయ్యపాలెం మండలం చీలంపల్లి గ్రామాలు ఉన్నట్టు వివరించారు. తదనంతరం అఖిలపక్షం నేతలు కొన్ని సమస్యలను ఈఆర్వో దృష్టికి తీసుకొచ్చారు. సత్యవేడు మండలం రామచంద్రాపురం ఓటర్లు దాదాపు రెండు కిలోమీటర్ల దూరంలో ఉన్న చెంగంభాకం గ్రామానికి వెళ్లి ఓటు వేసే పరిస్థితి ఉన్నట్టు వైఎస్ఆర్సిపి నాయకుడు శ్రీధర్ రెడ్డి విన్నవించారు. అలాగే కేవిబి పురం మండలం కొండల్లో ఆధవరం ఓటర్లు పేరందేశంకు వెళ్లి ఓటు వేస్తున్నట్టు సిపిఎం మండల నాయకుడు రమేష్ ఈఆర్ఓ దృష్టికి తెచ్చారు. సత్యవేడు ప్రాంతం తమిళనాడుకు సరిహద్దును ఉండటం వల్ల అధికంగా బోగస్ ఓటర్లు నమోదు అయినట్టు బిజెపి నాయకుడు బండారు మోహన్ బాబు విన్నవించారు. సమస్యలపై ఎలక్ట్రో రిటర్నింగ్ అధికారి రోస్ మాండ్ స్పందిస్తూ పోలింగ్ కేంద్రాల బైపర్ కేషన్కు సంబంధించి సమగ్ర నివేదికను పంపాలని ఇంచార్జ్ తహసిల్దార్ రాజశేఖర్ను ఆదేశించారు. ఈ సమావేశంలో పిచ్చాటూరు తహసిల్దార్ టీవీ సుబ్రహ్మణ్యం,స్థానిక రెవెన్యూ డిటి త్యాగరాజ్,డేటాఎంట్రీ ఆపరేటర్ మాధురి,టిడిపి నాయకుడు దిలీప్,వైఎస్ఆర్సిపి నాయకుడు శ్యాం ప్రసాద్ రెడ్డి,బిజెపి నాయకుడు మునికృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రాజ్ కుమార్ చౌదరి జన్మదిన వేడుకలు



కావలి పలనాడు జ్యోతి తెలుగుదేశం పార్టీ కావలి నియోజకవర్గ లీగల్ సెల్ అధ్యక్షులు గుంటుపల్లి రాజ్ కుమార్ చౌదరి జన్మదిన వేడుకలు మంగళవారం ఘనంగా జరిగాయి. స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరిగిన వేడుకల్లో తెలుగు తమ్ముళ్లు పెద్ద ఎత్తున పాల్గొని రాజ్ కుమార్ చౌదరి కి శుభాకాంక్షలు తెలిపారు. శాలువాలతో సత్కరించి బొకేలను అందజేశారు. భారీ కేకు ను కట్ చేయించి అందరికీ పంచి పెట్టారు. తెలుగు తమ్ముళ్లు, కూటమి నాయకులు, కార్యకర్తలు తన పై చూపిన అభిమానానికి రాజ్ కుమార్ చౌదరి ధన్యవాదములు తెలిపారు.

# అన్నవరం సత్యనారాయణ స్వామిని దర్శించిన కాకినాడ కలెక్టర్



అమలాపురం/ అన్నవరం, పలనాడు జ్యోతి స్టాఫ్ రిపోర్టర్ మార్చి 18,: అన్నవరం సత్యనారాయణ స్వామి సన్నిధికి వచ్చే భక్తులకు తాగునీరుకు ఇబ్బందులు పడకుండా అవసరమైన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ అధికారులను ఆదేశించారు. మంగళవారం జిల్లా కలెక్టర్ షణ్మోహన్ శంఖవరం మండలం అన్నవరం సత్యనారాయణ స్వామిని ఆలయాన్ని దర్శించారు. ఈ సందర్భంగా దేవస్థానం ఈవో వి. సుబ్బారావు, వేద పండితులు జిల్లా కలెక్టర్ కు స్వాగతం పలికారు. అనంతరం జిల్లా కలెక్టర్ ప్రధాన ఆలయం, యంత్రాలయంలోని స్వామివారిని దర్శించుకున్నారు. నిత్య కళ్యాణ మండపం పక్కన ఉన్న మరుగుదొడ్లను జిల్లా కలెక్టర్ ఈ సందర్భంగా పరిశీలించారు. కొండవాలు ప్రాంతానికి అనుకుని ఉన్న ప్రదేశాలను నెలకు ఒకసారి ప్రత్యేక డ్రైవ్ లా చేపట్టి శుభ్రం చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. అనంతరం పంపా రిజర్వాయర్ లోని స్నానాల ఘట్ ను, పోలవరం లెఫ్ట్ కెనాల్ ఆక్విడేట్ పనులను ఇరిగేషన్, పోలవరం కెనాల్ ఇంజనీరింగ్ అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ పరిశీలించారు. సత్యదేవుని దర్శనానికి వచ్చే భక్తులకు తాగునీరు, రానున్న ఏప్రిల్, మే నెలల్లో జరిగే చక్రస్నానం స్వామివారి కళ్యాణం, శ్రీరామనవమి వంటి కార్యక్రమంలో నేపథ్యంలో పంప రిజర్వాయర్లు నీరు, పోలవరం కెనాల్ నిర్మాణ పనులకు ఆటంకం లేకుండా చేపట్టాల్సిన చర్యలపై జిల్లా కలెక్టర్ షణ్మోహన్ అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సత్యదేవు దర్శనం నిమిత్తం దేవాలయానికి వచ్చే భక్తులకు అవసరమైన తాగునీరుకు ఇబ్బందులు తలెత్తకుండా పటిష్ట చర్యలు చేపట్టాలన్నారు. రానున్న ఏప్రిల్, మే నెలల్లో జరిగే చక్రస్నానం స్వామివారి కళ్యాణం, శ్రీరామనవమి వంటి కార్యక్రమంలో నేపథ్యంలో అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆయన తెలిపారు. పంపాలో నీటిలభ్యత, పోలవరం కెనాల్ కు నిర్మాణ పనులు జరుగుతున్నందున, ఈ పనులకు ఎటువంటి ఆటంకం తలెత్తకుండా అధికారులతో చర్చించి రెండు మూడు రోజుల్లో తగు నిర్ణయం తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ తెలిపారు. ల ఈ పరిశీలనలో జిల్లా కలెక్టర్ వెంట దేవస్థానం ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వి. రామ కృష్ణ, వి. నూకరత్నం,ఇరిగేషన్ ఈఈ జి. శేషగిరిరావు, పోలవరం కెనాల్ ఈఈ డి. శ్రీనివా సులు శంఖవరం తహసీల్దార్ ఎ. తాతారావు, ఎంపీడీవో ఎస్ఎస్. శర్మ, ఆర్డబ్ల్యూఎస్ డీఈ కె శ్రీదేవి, అన్నవరం గ్రామ సర్పంచ్ చెట్టిబత్తుల కుమార్ రాజా, విద్యుత్ శాఖ ఇంజనీరింగ్ అధికారులు, దేవస్థానం ఏఈలు,సూపరింటెండెంట్ ఇంజనీర్లు, ఈఈ తదితరులు పాల్గొన్నారు.

# బోగోలు ఇబ్రహీంపేట మధ్య రోడ్డును ఏర్పాటు చేయండి.



కావలి పలనాడు జ్యోతి ఇబ్రహీంపేట నుండి బోగోలు ఆర్సియం చర్చి వరకు ఆర్ అండ్ బి రోడ్డు అధ్వానంగా తయారైందని వెంటనే ఈ రోడ్డుకు మరమ్మత్తులు చేసి రోడ్డును డబల్ లైన్ గా విస్తరించాలని బిట్రగుంట రైల్వే అభివృద్ధి కమిటీ అధ్యక్షులు షేక్ నూరుద్దీన్ కోరారు. గత ప్రభుత్వ హయాంలో తిప్పనుండి సుందరగిరి వారి కండ్రిక వరకు 13 కిలోమీటర్ల వరకు సింగల్ రోడ్డును డబల్ రోడ్డుగా ఏర్పాటు చేయడం జరిగింది. అయితే బోగోలులో రైల్వే ఆర్ఓ బి వంతెన నిర్మించే ఉద్దేశంతో ఇబ్రహీంపేట నుండి బోగోలు ఆర్సిఎం చర్చి వరకు రోడ్డు నిర్మాణం చేపట్టలేదు. ఆర్ఓబి నిర్మాణం జరిగేందుకు కాలయాపన జరుగుతున్న నేపథ్యంలో ఇబ్రహీంపేట మరియు బోగోలు రోడ్డు అధ్వానంగా తయారైందని,ఈ మధ్యకాలంలో ఈ రోడ్డు పూర్తిగా ధ్వంసమై, భారీ వాహనాలు మరియు ఆటోలు, ద్విచక్ర వాహనదారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. దీనిపై కావలి శాసనసభ్యులు కావ్య కృష్ణారెడ్డి గారు దృష్టి పెట్టి ఈ రోడ్డును రెండు లైన్ల రోడ్డుగా నిర్మించేందుకు కృషి చేయాలని షేక్ నూరుద్దీన్ డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో బిట్రగుంట రైల్వే అభివృద్ధి కమిటీ సభ్యులు బత్తల రవిచంద్ర, ఆరోగ్యరాజ్, షేక్ అహ్మద్ భాషా, శివ, డబ్బీరు శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# రాజకీయ పార్టీల నుండి సలహాలు సూచనలు స్వీకరించిన ఆర్డీవో మాధవి



అమలాపురం పలనాడు జ్యోతి మార్చ్18:నియోజకవర్గంలో ని వివిధ గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల నాయకులతో సమావేశమై వారి సూచనలను సలహాలను ఎన్నికల అధికారి ఆర్డీవో కే. మాధవి స్వీకరించారు .ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు కాంగ్రెస్ పార్టీ నాయకులు వంటెద్దు బాబి, జనసేన నాయకులు ఏడిద శ్రీను, చిక్కాల సతీష్,టిడిపి నాయకులు భాస్కర్ల రామకృష్ణ,విల్సన్ బాబు, భారతీయ జనతా పార్టీ నుండి దూది రాజేష్, మరియు ఏలేశ్వరపు రాధాకృష్ణ పాల్గొన్నారు.

# రాజానగరం అభివృద్ధిపై సీఎం చంద్రబాబుతో ఎమ్మెల్యే బత్తుల భేటీ





సీతానగరం,పాలనాడు జ్యోతి , మార్చి 18: రాజానగరం నియోజకవర్గ అభివృద్ధికి సహకరించాలని కోరుతూ ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ సోమవారం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో భేటీ అయ్యారు. నియోజకవర్గంలోని పలు సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువచ్చారు. ముఖ్యంగా పురుషోత్తపట్నం లిఫ్ట్ ఇరిగేషన్ పథకం భూసేకరణ రైతులకు నష్టపరిహారం చెల్లించడం, కోరుకొండ ఇనాం భూములను 22ఏ నుంచి తొలగించడం, సత్యసాయి డ్రింకింగ్ వాటర్ సిబ్బందికి వేతనాలు చెల్లించడం, రాజానగరం నియోజకవర్గానికి మంచినీటి సమస్య లేకుండా చూడటం, తొర్రేడు సీతానగరం ఆర్ అండ్ బి రోడ్డు, సీతానగరం పురుషోత్తపట్నం పంచాయతీ రోడ్లను త్వరితగతిన పూర్తి చేయడం, కోరుకొండ ఆలయం అభివృద్ధికి రూ.36 కోట్లతో ఇచ్చిన డిపిఆర్ కార్యరూపం దాల్చేలా సహకరించడం, జూలై వరదల వల్ల నష్టపోయిన వారికి నష్టపరిహారం చెల్లించడం, ఇళ్ల స్థలాలకు చేసిన భూసేకరణ నిమిత్తం భూములు ఇచ్చినవారికి నష్టపరిహారం చెల్లించడం, 2027 పుష్కరాలను దృష్టిలో పెట్టుకుని సీతానగరం ప్రాంతంలో ఎనిమిది ఘాట్లకు ప్రత్యేక నిధులు కేటాయించడం, ఈ ఏడాది ధాన్యం రైతులకు ఆఖరి ధాన్యం తాలుకా ఇవ్వాల్సిన బకాయిలను రైతులకు వెంటనే చెల్లించేలా నిధులు మంజూరు చేయడం వంటి అంశాలను ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకువచ్చారు. పురుషోత్తపట్నం లిఫ్ట్ ఇరిగేషన్ పథకం భూసేకరణ రైతులకు నష్టపరిహారం చాలాకాలంగా పెండింగ్ లో ఉందని, వెంటనే పరిహారం చెల్లించి రైతులకు న్యాయం జరిగేలా చూడాలని కోరారు. రాజానగరం నియోజకవర్గం కోరుకొండ పరిసర ప్రాంతాల్లో శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం భూములు రిజిస్ట్రేషన్స్ నిలిపివేశారని, కోరుకొండ శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి దేవస్థానం భూములను - 22(ఏ)(1)(సీ) రిజిస్ట్రేషన్ యాక్ట్ నిషేధం తొలగించమని కోరారు. సత్యసాయి త్రాగు నీటి పథకం క్రింద సిబ్బంది వేతనాలు చాలాకాలంగా పెండింగ్ లో ఉన్నాయని, అలాగే పథకాన్ని పటిష్టపరిచి మంచినీరు అన్ని గ్రామాలకు సవ్యంగా జరిగేలా నిధులు విడుదల చేయాలని కోరారు. రాజానగరం నియోజకవర్గంలో మంచినీరు సమగ్రంగా అందించడానికి రూ.681 కోట్లతో సీపీడబ్ల్యూఎస్ పథకాన్ని మంజూరు చేయాలని కోరారు. ఈ ప్రాజెక్ట్ వల్ల నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో ఇక త్రాగునీటి సమస్య తలెత్తదని తెలిపారు. తొర్రేడు - సీతానగరం ఆర్ అండ్ బి రోడ్డు నిర్మాణంనకు సవరించిన అంచనాలకు తగ్గట్టుగా నిధులు రూ.104 కోట్లు విడుదల చేసి, భూసేకరణ, ఇతర సమస్యలు పరిష్కరించి రోడ్డు పనులు త్వరితగతిన అయ్యేలా చూడాలని విజ్ఞప్తి చేశారు. సీతానగరం - పురుషోత్తపట్నం పంచాయతీ రాజ్ రోడ్డును సత్వరం పూర్తి చేయాలని కోరారు. కోరుకొండ శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయ అభివృద్ధికి రూ.36 కోట్లతో రూపొందించిన డీపీఆర్ ను ఆమోదించి ఆలయాన్ని అభివృద్ధి చేయాలని కోరారు. జూలై 2024-25 అధిక వర్షాలకు నష్టపోయిన వరి రైతులకు రూ.6.89 కోట్ల ఇన్ పుట్ సబ్సిడీని విడుదల చేయాలని విజ్ఞప్తి చేశారు. గత ప్రభుత్వం ఇళ్ల స్థలాల నిమిత్తం నియోజకవర్గంలో భూసేకరణ చేసి వారికి సొమ్ము చెల్లించలేదని, బాధిత భూ యజమానులకు డబ్బు చెల్లించేలా సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేయాలని ముఖ్యమంత్రిని కోరారు. 2027 పుష్కరాలను పురస్కరించుకొని రాజానగరం నియోజకవర్గానికి ప్రాధాన్యతను ఇవ్వాలని, ప్రత్యేక నిధులు మంజూరు చేయాలని, సీతానగరం మండలంలో 10 పుష్కర ఘాట్స్ ను అభివృద్ధి చేయాలని కోరారు. బొబ్బిలంక - పురుషోత్తపట్నం మధ్య ఏటిగట్టు పటిష్టత, రోడ్డు నిర్మాణం కోసం నిధులు మంజూరు చేయమని విజ్ఞప్తి చేశారు ఈ విషయాలపై ముఖ్యమంత్రి చంద్రబాబు సానుకూలంగా స్పందించి త్వరలోనే సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.

# చలపతి ఎడ్యుకేషన్ సొసైటీ 30 ఏళ్ళ మహోత్సవ వేడుకలు

## చలపతి కళాశాలల్లో 4 రోజులు పాటు సాంకేతిక, క్రీడా, సాంస్కృతిక పోటీలు.









గుంటూరు, పలనాడు జ్యోతి : చలపతి ఎడ్యుకేషన్ సొసైటీ స్థాపించి 30 ఏళ్ళు పూర్తి చేసుకున్న సందర్భంగా చలపతి విద్యా సంస్థలు సంయుక్తంగా " చలపతి మహోత్సవ " సంబరాలను 4 రోజుల పాటు మార్చి -19,20,21,22 తేదిలలో ఘనంగా నిర్వహిస్తున్నట్లు చలపతి ఎడ్యుకేషన్ సొసైటీ చైర్మన్ శ్రీ వై. వి. ఆంజనేయులు మంగళవారం తెలిపారు. చలపతి మహోత్సవంలో భాగంగా ఈ నెల-19 తేదిన ఐడియాతాన్ కార్యక్రమం, 20 న సాంకేతిక పరమైన వివిధ అంశాలలో పోటీలను చలపతి ఇన్స్టిట్యూట్ అఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ, లాం క్యాంపస్ లో జరుగుతాయన్నారు. అదే విధంగా మార్చి-21 మరియు మార్చి -22 తేదీలలో క్రీడా, సాంస్కృతిక పోటీలను చలపతి ఇన్స్టిట్యూట్ అఫ్ టెక్నాలజీ, మోతడక క్యాంపస్ లో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ నాలుగు రోజులు పాటు వివిధ అంశాలలో జరిగే పోటీలలో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ఇంజనీరింగ్ కళాశాలలకు చెందిన విద్యార్థినీ, విద్యార్థులందరు ఈ అవకాశాన్ని ఉపయోగించుకొని తమ ప్రతిభను నిరూపించుకోవటానికి మంచి సదావకాశం అన్నారు. అలాగే 22 వ తేదీన జరుగు ముగింపు కార్యక్రమంలో ముఖ్య అతిధులుగా కేంద్ర మంత్రివర్యులు పెమ్మసాని చంద్రశేఖర్ , కేంద్ర ప్రభుత్వం చీఫ్ ఇన్ఫర్మేషన్ కమీషనర్ హీరాలాల్ సమారియా , ఆంధ్రప్రదేశ్ మాజీ డి.జి. పి. ఎం. మాలకొండయ్య , స్థానిక శాసన సభ్యులు తెనాలి శ్రావణ్ కుమార్ పాల్గొని విద్యార్థులకు తమ సందేశం ఇవ్వటంతో, పాటు వివిధ పోటీలలో గెలుపొందిన విజేతలకు నగదు బహుమతులు ప్రదానం చేయనున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉత్తేజపరచుటకు పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా చలపతి ఎడ్యుకేషన్ మహోత్సవ బ్రోచర్ ను సొసైటీ చైర్మన్ వై. వి. ఆంజనేయులు ,సొసైటీ కార్యదర్శి వై. సుజిత్ కుమార్ , సొసైటీ డైరెక్టర్స్ డి. వినయ్ కుమార్,కె. శ్రీనివాసరెడ్డి, జి. సుబ్బారావు, ప్రిన్సిపాల్స్ డా. కె. నాగ శ్రీనివాసరావు,డా.ఎం. చంద్రశేఖర్, అకడమిక్ డీన్స్, వివిధ శాఖాదిపతులు బ్రోచర్ ను ఆవిష్కరించారు.

# దాహం కేకలతో రోడ్డు పై గ్రామస్తుల రాస్తారోకో

మంత్రాలయం :పలనాడు జ్యోతి: గత ఇరవై రోజులుగా తాగునీరు అందక కల్లుదేవకుంటు గ్రామ ప్రజలు దాహం దాహం అంటూ కేకలతో నీటి కోసం రోడ్డు పై బైఠాయించి రాస్తారోకో చేపట్టారు. వివరాల్లోకి వెళితే మండల పరిధిలోని కల్లుదేవకుంటు గ్రామస్తులు తాగునీటి కోసం రోడ్డు పై నిరసన వ్యక్తం చేస్తూ ఆందోళన చేపట్టడంతో జాతీయ రహదారి 167 పై ఇరువైపులా వాహనాలు భారీగా నిలిచిపోయాయి. గ్రామానికి 20 రోజుల నుంచి నీళ్లు రావడం లేదని ఎన్నిసార్లు ఎంపిడిఓ ఆర్ డబ్లూఎస్, పంచాయతీ కార్యదర్శి వంటి అధికారులకు చెప్పిన పట్టించుకోవడంలేదని వారు ఆరోపించారు . గ్రామాల్లో ఎవరైనా చనిపోయి అంత్యక్రియలు చేసి వచ్చిన తరువాత కాళ్ళు ముఖం కడుకోవడాని కూడా గుక్కెడు నీళ్లు లేని దుస్థితి నెలకొందని వాపోయారు. గ్రామ ప్రజల సమస్యలు పట్టని సర్పంచ్ కూడా గ్రామంలో ఉండడం లేదని, ఆయన ఊరు వదిలి బళ్ళారిలో ఉంటున్నారని తమ గోడు ఎవరికి వినిపించాలో తెలియడం లేదని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేశారు. సమస్యను పరిష్కరించేంత వరకు ఇక్కడ నుంచి కదలమని మంత్రాలయం -ఎమ్మిగనూరు జాతీయ రహదారిపై దాదాపు 3గంటల వరకు ఖాళీ బిందెలతో మహిళలు రోడ్డు పై ఆందోళన చేపట్టడంతో దాదాపు 2 కిలోమీటర్ల వరకు వాహనాలు అంతరాయం ఏర్పడింది. విషయం తెలుసుకున్న తహశీల్దార్ రవి ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ కు ఫోన్ ద్వారా సమస్య ను దృష్టి తీసుకెళ్ళారు.

పలనాడు జ్యోతి
తెలుగు దినపత్రిక
బుధవారం.19.03.2025

# సర్పంచ్ భౌతిక దేహానికి ప్రముఖుల నివాళి



తెనాలి( పల్నాడు జ్యోతి) మార్చి 18, తెనాలి మండలం, కోపల్లె గ్రామం మాజీ సర్పంచ్, కారుమంచి ప్రకాష్ పాల్ అనారోగ్య కారణంగా మరణించడం జరిగినది. ఆయన భౌతిక దేహానికి ప్రముఖులు కలిసి వెళ్లి పూలమాలతో ఘనమైన నివాళి ఇవ్వడం జరిగినది. ఈరోజు కోపంలో గ్రామంలో అంతిమయాత్రలో పాల్గొని ఘనమైన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ సీనియర్ న్యాయవాది, ఆంధ్రప్రదేశ్ దళిత మహాసభ సీనియర్ నాయకులు, పిల్లి విద్యాసాగర్, తెనాలి బార్ అసోసియేషన్ అధ్యక్షులు బేతాళ ప్రభాకర్, మొట్టమొదటి మాల మహానాడు ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక, ఆంధ్రప్రదేశ్ హైకోర్టు పిటిషనర్ గద్దేటి సందర్ సునీల్ కుమార్, ది బుద్ధిష్ట్ సొసైటీ ఆఫ్ ఇండియా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్యదర్శి అంబేద్కర్ రైట్ ఎంద్రపాటి అశోక్ కుమార్, కోపల్లె గ్రామం వాస్తవ్యులు, నాగార్జున కాలేజ్ ప్రిన్సిపాల్ కారుమంచి రవికుమార్, మోహన్ రావు తదితరులు ప్రకాష్ పాల్ కుటుంబాన్ని పరామర్శించడం జరిగినది.

## ప్రమాదకరంగా హనుమాన్ పాలెం బ్రిడ్జి



కొల్లిపర పలనాడు జ్యోతి,:కొల్లిపర మండలం హనుమాన్ పాలెం గ్రామంలో ఉన్న వంతెన కొన్ని లంక గ్రామాల కలుపుతూ ఎన్నో సంవత్సరాల క్రితం నిర్మించిన హనుమాన్ పాలెం వంతెన ప్రమాదకరంగా మారినది అత్యధిక లోడుతో ఉన్న లారీలు రావడం ఇసుక ట్రాక్టర్లు అత్యధిక సంఖ్యలో తిరగటం వంతెనకి ఇరువైపులా పెద్ద పెద్ద గుంటలు పడటం వంతెన నిర్మించి ఎన్నో సంవత్సరాలు అయినా మరమ్మత్తులకు నోచుకోలేకపోవటం ,వంతెనకు సంబంధించిన సేఫ్టీ వాల్ దెబ్బ తినడం వల్ల ఎన్నో ఇబ్బందులు ఎదుర్కోవడం జరుగుతున్నది, రాత్రి సమయాల్లో ఎక్కువ ప్రమాదాలు సంభవించే అవకాశం ఉన్నదని స్థానికులు తెలుపుతున్నారు దీనిపై సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాల్సిందిగా కోరుకుంటున్నారు.

## ఇసనాక సునీల్ రెడ్డి కి నివాళు లర్పించిన వీరి చలపతిరావు



కొడవలూరు( పలనాడు జ్యోతి) మార్చి 18 శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా కోవూరు నియోజకవర్గం కొడవలూరు మండలం యల్లాయపాలెం గ్రామంలో నిన్నటి రోజున17/03/2025న విజయ డైరీ డైరెక్టర్ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఇసనాక సునీల్ రెడ్డి అనారోగ్య కారణంగా స్వర్గస్తులైనారు. ఈరోజు యల్లయపాలెం గ్రామం వారి నివాసానికి వెళ్లి వారి భౌతిక కాయానికి పూలమాల వేసి నివాళులు అర్పించి, వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియచేసినవీరి చలపతిరావు ఎక్సడీసీమ్స్ చైర్మన్ నెల్లూరు ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మండలాల అధ్యక్షులు సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు



కొడవలూరు( పలనాడు జ్యోతి) మార్చి 18 శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా కోవూరు నియోజకవర్గ కొడవలూరు మండలం నార్త్ మోపూరు గ్రామంలో పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా ముస్లిం మైనారిటీ సోదరులకు నార్త్ మోపూరు గ్రామంలోని మస్జీద్-ఎ-బిలాల్ లో నెల్లూరు విజయ డెయిరి చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి మంగళవారం ఆయన సతీమణి కొండ్రెడ్డి సంధ్యమ్మ జ్ఞాపకార్థంగా ఇఫ్తార్ విందును ఏర్పాటు చేశారు. పఠాన్ అబ్దుల్ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు కార్యక్రమాన్ని ముస్లిం సోదరులకు ఏర్పాటు చేశారు.

## ఎమ్మెల్సీ చిన్నమైల్ అంజిరెడ్డికి అభినందనలు తెలిపిన రవికుమార్ యాదవ్



శేరిలింగంపల్లి (మార్చ్ 18)పల్నాడు జ్యోతి కరీంనగర్ - నిజామాబాద్ -మెదక్-ఆదిలాబాద్ పట్టభద్రుల ఎమ్మెల్సీ చిన్నమైల్ అంజిరెడ్డి ని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, శేరిలింగంపల్లి అసెంబ్లీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే, ఇంఛార్జి రవికుమార్ యాదవ్ కలిసి అభినందనలు తెలిపారు.మొన్న జరిగిన కరీంనగర్- నిజామాబాద్ -మెదక్-ఆదిలాబాద్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో గెలుపొందిన శాసన మండలి సభ్యులు చిన్నమైల్ అంజిరెడ్డి ని, వారి సతీమణి సంగారెడ్డి జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి ని రామచంద్రపురం లోని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు రవికుమార్ యాదవ్.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో భారతీయ జనతా పార్టీకి ప్రజలు మద్దతు గణనీయంగా పెరుగుతుందని, అందుకు నిదర్శనం మొన్న జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో అంజిరెడ్డి కొమరయ్య గెలుపెనని అన్నారు, రాష్ట్రంలో ప్రజాసమస్యలపై గళం విప్పిందుకు మరో రెండు గొంతుకలు కలిసాయన్నారు,అంజిరెడ్డి ఎప్పుడు పోరాటయోదులేనని, యువత తరపున పోరాటం చేసి వారికి రావల్సిన ఉద్యోగ,ఉపాధి అవకాశాలు వచ్చేలా చర్యలు తీసుకుంటారని ఆశిస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ డివిజన్ అధ్యక్షులు రాంరెడ్డి, భోపాల్ రెడ్డి,మేడ్చల్ జిల్లా అధికార ప్రతినిధి సీతారామరాజు, మియాపూర్ డివిజన్ అధ్యక్షులు ఆకుల లక్ష్మణ్, సీనియర్ నాయకులు రాజిరెడ్డి,గణేష్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## త్రాగునీరు కోసం గిరిజనులు ఇక్కట్లు




ఎటపాక మండల, (పలనాడు జ్యోతి)లక్ష్మీపురం గ్రామ పంచాయతీ పరిధిలో బురుగువాయి తండ గ్రామంలో గత సంవత్సర కాలం నుంచి త్రాగు నీరు లేక ఇబ్బంది పడుతున్న గిరిజనులు అయ్యా హైవే రోడ్డు మరమత్తులు కారణంగా మా గ్రామానికి వచ్చే రెండు మొటర్ పైపు లైన్ లు కట్ చేసి ఉన్నారు నేటి వరుకు గ్రామంలో ఉన్న మంచి నీటి సమస్యను పంచాయతీ వారిని గారిని ప్రస్తావించిన విన్నవించినా కూడా వారు సమస్యను పట్టించుకోవడం లేదు ఇక నైనా మంచి నీటి సమస్యను రెండు పైపు లైన్ లు మరమ్మతులు వేయించి సమస్యను పరిష్కారం చేస్తారు అని బూరుగువాయి గ్రామస్తులము కోరుతున్నాము ఇకనైనా ఇట్టి సమస్యను తక్షణమే స్పందించని ఎడల రేపు ఇట్టి విషయం మీద గారికి కలుస్తాము అలాగే ఆందోళన చేయడానికి కూడా సిద్ధంగా ఉన్నాము అని తెలియచేస్తున్నము గతంలో పంచాయతీ ద్వారా వచ్చిన చేతి పంపులను పడాయి పోయి ఉన్న వాటిని గ్రస్తులము కలిసి సొంత డబ్బులతో మోటార్ వేయించి వాడుకుంటున్నాము ఎండ కాలం వేడి తీవ్రత పెరిగింది కావున వాటి నుంచి కూడా నీరు రావడం లేదు నీరు లేక చాలా అవస్తలు పడుతున్నాము అయ్యా మా ఆవేదనను పట్టించు కుంటారు అని అందరికీ తెలియచేస్తున్నాము..

## వై వి సుబ్బారెడ్డి మాతృమూర్తిస్వర్గీయ ఎర్రం రెడ్డి పిచ్చమ్మ కి ఘనంగా నివాళులర్పించిన డాక్టర్ మాదాసి వెంకయ్య.



సింగరాయకొండ. (పలనాడు జ్యోతి) మార్చి 18. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మరియు రాజ్యసభ సభ్యులు తిరుమల తిరుపతి దేవస్థానం మాజీ చైర్మన్ శ్రీ వై వి సుబ్బారెడ్డి మాతృమూర్తి స్వర్గీయ ఎర్రం రెడ్డి పిచ్చమ్మ అనారోగ్యంతో మృతి చెందిన విషయం అందరికీ తెలిసిందే ఈ విషయం తెలుసుకున్న ప్రకాశం జిల్లా పిడిసిసి బ్యాంకు మాజీ చైర్మన్ కొండపి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మాజీ సమన్వయకర్త డాక్టర్ మాదాసి వెంకయ్య పిచ్చమ్మ పార్థివ దేహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు వారి కుటుంబ సభ్యులకు ప్రత్యేకంగా ప్రగాఢ సానుభూతి తెలిపారు వైవి సుబ్బారెడ్డి మాతృమూర్తి అయినటువంటి పిచ్చమ్మ మృతి తీరనిలోటని డాక్టర్ మాదాసి వెంకయ్య అన్నారు ఏది ఏమైనప్పటికీ డాక్టర్ మాదాసి వెంకయ్య కి ఎన్నో పనులు ఉన్నప్పటికీ వాటన్నిటినీ లెక్కచేయకుండా వైవి సుబ్బారెడ్డి కుటుంబంపై ఉన్న ప్రేమ అభిమానం ఆప్యాయత అనురాగం ప్రకారం డాక్టర్ మాదాసి వెంకయ్య వారి కుటుంబం వద్దకు వెళ్లి పిచ్చమ్మ పార్థివదేహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు డాక్టర్ మాదాసి వెంకయ్య

# మహిళలకు అండగా "శక్తి మొబైల్ యాప్"

### "శక్తి మొబైల్ యాప్" గురించి విస్తృత అవగాహన కల్పిస్తున్న శక్తి బృందాలు
### కళాశాలలు, రైల్వే స్టేషన్లు, బస్టాండ్లు, ముఖ్య కూడళ్లను సందర్శిస్తున్న శక్తి బృందాలు
### బాపట్ల జిల్లా ఎస్పీ తుషార్ డూడి






పలనాడు జ్యోతి, బాపట్ల జిల్లా బ్యూరో ఇన్ ఛార్జ్, మార్చి 18 మహిళలకు అండగా "శక్తి మొబైల్ యాప్" ఉంటుందని జిల్లా ఎస్పీ తుషార్ డూడి తెలిపారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు జిల్లాలో ఏర్పాటు చేసిన శక్తి బృందాలు మంగళవారం రైల్వే స్టేషన్ లు, బస్టాండ్ లు, ఇతర ముఖ్యమైన కూడళ్లను, ప్రదేశాలను సందర్శిస్తూ మహిళలకు "శక్తి మొబైల్ యాప్" యొక్క ప్రాముఖ్యత దాని ఆవశ్యకత గురించి విస్తృతంగా అవగాహన కల్పిస్తున్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ మహిళల మొబైల్ ఫోన్ లలో శక్తి యాప్ నిక్షిప్తమై ఉంటే ఆపద సమయాల్లో రక్షణగా అండగా మీతో పోలీస్ ఉన్నట్లేనన్నారు. ఆపద సమయాల్లో శక్తి యాప్ లోని ఎస్.ఓ.ఎస్. బటన్ ను ప్రెస్ చేస్తే క్షణాల్లో పోలీసు బృందాలు వారు వున్న ప్రాంతానికి చేరుకొని, రక్షణగా ఉంటాయన్నారు. శక్తి మొబైల్ యాప్ లో అనేక సేవలు నిక్షిప్తమై ఉన్నాయన్నారు. దీని ద్వారా నైట్ షెల్టర్ల వివరాలను, ఫ్యామిలి కౌన్సిలింగు, సేఫ్ ట్రావెల్, సమీపంలోని పోలీసు స్టేషన్ ల ఫోను నంబర్లు, హెల్ప్ లైను నంబర్లు, వాట్సాప్ గవర్నెన్స్ సేవలను పొందవచ్చునన్నారు. మహిళలు ఒంటరిగా ప్రయాణించే సమయంలో యాప్ లోని సేఫ్ ట్రావెల్ ను ఆన్ చేసుకొంటే, వారు సురక్షితంగా గమ్య స్థానంకు చేరుకొనే వరకు వారి ప్రయాణంపై పోలీసు శాఖ నిఘా పెడుతుందన్నారు. ఎవరైనా ఆపదలో ఉంటే తక్షణ రక్షణ కోసం యాప్ లోని ఎస్ఓఎస్ బటన్ ప్రెస్ చేస్తే పోలీస్ బృందాలు వారికి రక్షణగా నిలిచే అవకాశం ఉంటుందన్నారు. ప్రతీ మహిళ, విద్యార్థిని స్వచ్ఛందంగా తమ మొబైల్ ఫోన్ లలో తప్పనిసరిగా శక్తి యాప్ ను నిక్షిప్తం చేసుకోవాలని జిల్లా ఎస్పీ పిలుపునిచ్చారు. శక్తి బృందాల ద్వారా జిల్లా వ్యాప్తంగా వివిధ ప్రాంతాలను, బస్టాండులు, రైల్వే స్టేషన్లు, ముఖ్యమైన కూడళ్ళు, కళాశాలలు సందర్శించి, మహిళలకు, విద్యార్థినులకు శక్తి మొబైల్ యాప్ గురించి విస్తృతంగా అవగాహన కల్పిస్తున్నామన్నారు. జిల్లాలో మొత్తం 5 శక్తి బృందాలు ఉన్నాయన్నారు. ప్రతి బృందానికి ఎస్ఐ నాయకత్వం వహిస్తున్నారన్నారు. మహిళలకు రక్షణగా నిలిచే చట్టాలు, యాప్ పనితీరు పట్ల మహిళలకు అవగాహన కల్పిస్తాయని ఎస్పి తెలిపారు.

## ఊటుకూరు గ్రామంలో భూ కొనుగోలు పథకంలో అక్రమాలను వెలికి తీయాలి...

### లేని యెడల ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకెళ్తాం..
### దళిత సంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షుడు ఎస్ మల్లి డిమాండ్.




కావలి పలనాడు జ్యోతి విడవలూరు మండలం ఊటుకూరు గ్రామంలో భూ కొనుగోలు పథకం ద్వారా కొనుగోలు చేసిన 90 ఎకరాల భూ అక్రమాలను వెలికి తీసి ఎస్సీలకు అప్పజెప్పాలని లేనియెడల శనివారం అమరావతిలో ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి ఈ విషయం తీసుకెళ్తామని దళిత సంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షుడు ఎస్ మల్లి అధికారులను హెచ్చరించారు. మంగళవారం పట్టణంలోని స్థానిక జర్నలిస్ట్ క్లబ్ నందు ఆయన బాధితులతో కలిసి మీడియా సమావేశం నిర్వహించి మాట్లాడుతూ విడవలూరు మండలం లోని ఊటుకూరు దళితవాడ కాపురస్తులకు ఎస్సీ కార్పొరేషన్ ద్వారా 2018 సంవత్సరంలో సర్వేనెంబర్ 1288, 1294 మొత్తం 90 ఎకరాల 86 సెంట్లు భూమిని 91 మంది లబ్ధిదారులకు ప్రభుత్వం ఇవ్వటం జరిగిందన్నారు. కొనుగోలు చేసిన ఆ భూమిని అల్లూరు సబ్ రిజిస్టర్ ఆఫీసులో కూడా రిజిస్ట్రేషన్ చేసుకుని ఏడు కోట్ల 49 లక్షల 50వేల 500 రూపాయలు రైతులకు కూడా చెల్లించిచారని తెలిపారు .కానీ అప్పటినుంచి రెవెన్యూ కార్యాలయం చుట్టూ తిరుగుతున్నా సర్వే చేసి ఆ భూములను దళితులకు చూపించలేదని తెలిపారు. రైతుల దగ్గర నుంచి భూములు కొనుగోలు చేసినా తిరిగి ఆ రైతులే సాగు చేసుకుంటున్న పరిస్థితి అక్కడ ఉందన్నారు .కానీ రెవెన్యూ అధికారులు చుట్టూ ఎన్నిసార్లు తిరిగినా రైతులతో కుమ్మక్కై ఎస్సీల కోసం కొనుగోలు చేసిన భూములను ఇప్పటివరకు చూపించలేదని తెలిపారు. అయితే ఎస్సీ కార్పొరేషన్ వారు లబ్ధిదారులకు ఇచ్చిన భూములు తాలూకా డబ్బులు కట్టమని ఒత్తిడి తీస్తున్నారని అటు డబ్బులు కట్టలేక, ఇటు భూములు స్వాధీనం చేసుకోలేక వారు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఇప్పటికైనా సదరు భూమిని సర్వే చేసి ఎస్సీలకు పంచి పెట్టాలని లేనియెడల ఉద్యమం ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో దళిత సంఘర్షణ సమితి నాయకులు రెబ్బా పాపారావు, అద్దంకి కార్తీక్ ,జరుగుమల్లి విజయరత్నం, జడ్డా వాసు తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు విషయంలో దళారులను హెచ్చరించిన పట్టాభి రామిరెడ్డి



నెల్లూరు (పలనాడు జ్యోతి )మార్చి 18 నీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా నెల్లూరు జిల్లాలోని పొదలకూరు మండలం తాటిపర్తి గ్రామం ధాన్యం కొనుగోలు కేంద్రంను సందర్శించిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పౌరసరఫరాల సంస్థ డైరెక్టర్ వేమిరెడ్డి పట్టాభిరామిరెడ్డి ఈ సందర్భంగా డైరెక్టర్ పట్టాభి రైతులకి షెడ్యూలింగ్ గురించి క్లుప్తంగా వివరించారు. రైతుల సౌకర్యార్థం ప్రతి రైస్ మిల్లు కట్టిన బ్యాంకు గ్యారంటీ కి ఒకటిన్నర రెట్లు అధికంగా ధాన్యం తీసుకోవడానికి ప్రభుత్వం విసులుబాటు కల్పించింది. అలాగే రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ప్రభుత్వ గ్రేడ్ ఏ రకం పుట్టి 19720/- నిర్ణయించబడినదని కొనుగోలు చేసిన 24 గంటల్లోపే అకౌంట్లోకి డబ్బు జమవుతుందని తెలిపారు. అలాగే రైతులు రైతు సేవ కేంద్రానికి వెళ్ళవలసిన అవసరం లేకుండానే ప్రభుత్వం యొక్క వాట్సాప్ నంబర్ 7337359375 కి మీ వాట్సాప్ నెంబర్ నుండి హాయ్ అని మెసేజ్ పెడితే మీ ధాన్యానికి షెడ్యూలింగ్ మెసేజ్ వస్తుంది. తద్వారా మీరు ధాన్యం అమ్మకానికి సిద్ధమైనట్లు పిపిసికి అందుతుందని తెలియజేశారు. మరియు దాళారులు రైతుల వద్ద మద్దత్తు దరకంటే తక్కువ కొనుగోలు చేయకూడదని హెచ్చరించడం జరిగింది... పై కార్యక్రమంలో అసిస్టెంట్ టెక్నికల్ మేనేజర్ లక్ష్మీనారాయణ సీఈఓ మరియు ముఖ్య నాయకులు పాల్గొన్నారు...

## విజయవాడ నుండి కూనవరం రేఖపల్లి వరకు బస్సు సర్వీస్ పునర్దించాలని విజయవాడ డి పి టి ఓ వారికి వినతి




ఎటపాక, (పలనాడు జ్యోతి) అల్లూరి సీతారామరాజు జిల్లా కూనవరం వర రామచంద్రపురం ఎటపాక మండలాల ప్రజలకు రాజధాని అయిన విజయవాడ గుంటూరు వెళ్లి రావడానికి ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారు బస్సు సౌకర్యం లేక రైతు సోదరులు విద్యార్థులు వ్యాపారస్తులు భద్రాచలం వెళ్లి ప్రయాణించవలసిన పరిస్థితి ఉంది ఈ సమస్య గురించి రంపచోడవరం ఎమ్మెల్యే శ్రీ మిర్యాల శిరీష దేవి గారికి మటం భాస్కర్ గారికి వారి దృష్టికి ఈ సమస్య స్థానిక ప్రజలు నాయకులు తీసుకువెళ్లడం జరిగినది వారు వెంటనే స్పందించి విలీన మండలాలకు విజయవాడ నుండి కూనవరం రేఖపల్లి వరకు బస్సు సర్వీసు పునర్దించాలని విజయవాడ ఏపీఎస్ఆర్టీసీ డి పి టి ఓ వారికి లెటర్ పంపడం జరిగినది ఈ యొక్క లెటర్ మంగళవారం కూనవరం గ్రామస్తులు ఎంవివి రాజు విజయవాడ డి పి టి ఓ వారి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి వారికి వివరించి ఎమ్మెల్యే వారు పంపించిన లెటర్ అందజేయడం జరిగినది వారు స్పందించి వారం రోజులలో విజయవాడ నుండి కూనవరం రేఖ పల్లి వరకు బస్సు సర్వీసు ఏర్పాటు చేస్తానని వారు హామీ ఇవ్వటం జరిగింది

# బ్యాంకు రుణాల అవకతవకలపై డ్వాక్రా మహిళల ఆందోళన



రాజవొమ్మంగి.పలనాడు జ్యోతి: (అల్లూరి సీతారామరాజు జిల్లా) : బ్యాంకు రుణాలు అవకతవకలపై స్థానిక వెలుగు కార్యాలయంవద్ద మహిళలు మంగళవారం ఆందోళన చేపట్టారు. మండలంలోని తంటికొండ పంచాయతీ వట్టిగడ్డ గ్రామానికి చెందిన డ్వాక్రా మహిళలకు రాజవొమ్మంగి యూనియన్ బ్యాంకులో 33 డ్వాక్రా సంఘాలు ఉండగా అందులో 15 డ్వాక్రా సంఘాలలో సంఘ సభ్యులు అనుమతులు, ఎటువంటి సమాచారం లేకుండా డ్వాక్రా రుణాలు మంజూరు చేసి బ్యాంకు ఖాతాలో జమ చేసి తిరిగి బ్యాంకు వారే తీసుకున్నారంటూ వట్టిగడ్డ గ్రామానికి చెందిన కావేరి, సంధ్య, వనిత, దివ్య, ప్రియదర్శిని, రమ్య, సాయి తదితర గ్రూపులకు చెందిన సుమారు వందమంది డ్వాక్రా మహిళలు రాజవొమ్మంగి వెలుగు ఆఫీస్ వద్ద ఆందోళన చేపట్టారు. తమకు రుణాలు మంజూరైనట్లు గాని డబ్బులు వేసినట్టుగాని తీసినట్లు గాని ఏటువంటి విషయాలు తెలియదని మాకు తెలియకుండా బ్యాంకులో లావాదేవీలు ఎలా జరిగాయంటూ ఏపిఎం రామాంజనేయులు, ఎంఎంఎస్ సభ్యులను నిలదీశారు. ఈనేపథ్యంలో వెలుగు ఏపీఎం రామాంజనేయులు, ఎంఎంఎస్ లీడర్లు స్పందించి బుధవారం తమ ఒట్టిగడ్డ గ్రామంలో సమావేశం ఏర్పాటు చేసి సమస్యలను తెలుసుకుని చర్యలు చేపడతామని డ్వాక్రా మహిళలకు హామీ ఇవ్వడంతో మహిళలు ఆందోళన విరమించారు.

ఎడిటర్ : రామిశెట్టి శ్రీనివాసరావు RNI. No. APTEL/2023/86199
పలనాడు జ్యోతి
అక్షరమే ఆయుధంగా...
తెలుగు దినపత్రిక
బుధవారం.19.03.2025

# పుచ్చలపల్లికి కొండ్రెడ్డి అశ్రునివాళి



నెల్లూరు (పలనాడు జ్యోతి )మార్చి 18 శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా నెల్లూరు రూరల్ మండల వైస్సార్సీపీ కన్వీనర్ పుచ్చలపల్లి రాంప్రసాద్ రెడ్డి తండ్రి పుచ్చలపల్లి ఆదిశేషారెడ్డి కాలంచేసిన నేపథ్యంలో మంగళవారం నెల్లూరు విజయ డెయిరి చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి అశ్రునివాళ్లు అర్పించారు. పెనుబర్తి గ్రామంలో పుచ్చలపల్లి ఆదిశేషారెడ్డి పార్థివ దేహాన్ని సందర్శించి నివాళులర్పించి ఆయన పవిత్రఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని విజయ డెయిరి చైర్మన్ కొండ్రెడ్డి తెలియజేశారు. పుచ్చలపల్లి ఆదిశేషారెడ్డి పార్థివదేహానికి నివాళులు అర్పించిన వారిలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎంబేటి ఏసు నాయుడు, సిహెచ్ హరిబాబు యాదవ్ ఉన్నారు.

# ఎర్రం రెడ్డి పిచ్చమ్మ పార్థివదేహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించిన ప్రకాశం జిల్లా వైసీపీ మైనార్టీ సెల్ అధ్యక్షుడు షేక్ సుల్తాన్ భాష.



సింగరాయకొండ (పలనాడు జ్యోతి) మార్చి 18. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు రాజ్యసభ సభ్యుడు వైవి సుబ్బారెడ్డి మాతృమూర్తి ఎర్రం రెడ్డి పిచ్చమ్మ పార్థివ దేహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు ప్రకాశం జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షుడు షేక్ సుల్తాన్ భాష అలాగే పిచ్చమ్మ మరణ వార్త విని ప్రతి ఒక్కరు శోకసముద్రంలో మునిగిపోయినారు ఆమె సేవలను ఒక్కసారి గుర్తు చేసుకుంటూ ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు షేక్ సుల్తాన్ భాష ఈ కార్యక్రమంలో ప్రకాశం జిల్లా వైఎస్ఆర్సిపి అంగన్వాడి అధ్యక్షురాలు శ్రీమతి కనపర్తి గోవిందమ్మ మరియు సింగరాయకొండ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పిచ్చమ్మ పార్థివ దేహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించిన వారిలో ఉన్నారు వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు

# స్వచ్ఛమైన తాగునీరు అందించాలని వినతి



రామచంద్రపురం :పలనాడు జ్యోతి: పట్టణంలో సరఫరా అవుతున్న తాగునీరు రంగుమారి మురికినీరులా ఉంటుందని, ప్రజలకు స్వచ్ఛమైన మంచినీరు అందించాలని మంగళవారం మున్సిపల్ ఛైర్‌పర్సన్ గాదంశెట్టి శ్రీదేవికి పలువురు వినతిపత్రం అందజేశారు. దీనిపై గత నెల రోజులుగా పత్రికల్లో కథకానల్లో ఛైర్‌పర్మన్‌కు వస్తున్నాయని వివరించారు. రంగు మారిన మంచినీటి తాగేందుకు ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని నమోనాలు చూపించి దీనిపై వెంటనే చర్యలు తీసుకోవాలని సలాది సతీష్ నాయుడు తోపాటు పలువురు కోరారు. అదేవిధంగా 13వ వార్డులో రోడ్డు, డ్రెయినేజీల పరిస్థితి అధ్వంగా ఉందని వాటిని ఆధునికరించాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం మున్సిపల్ ఉన్నత అధికారులకు కూడా మంచినీటి నమూనాలు చూపించి సమస్యను వీలైనంత తొందరగా పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సలాది సతీష్ నాయుడు తో పాటు కొట్టువాడ హరిబాబు, అప్పాజీ తదితరులు పాల్గొన్నారు.

# రైతులు పంటల మార్పిడి చేయాలి



కొత్తపల్లి :పలనాడు జ్యోతి: గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న రైతులు తమ వ్యవసాయ పొలాల్లో పంటల మార్పిడి తప్పనిసరిగా చేయాలని ఆత్మకూరు ఏడి ఆంజనేయ తెలిపారు. మంగళవారం మండలంలోని గుమ్మడాపురం శివపురం గ్రామాలలో మండల వ్యవసాయాధికారి మహేష్ ఆధ్వర్యంలో పొలంపిస్తుంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ రైతులు ప్రతి సంవత్సరం ఒకే పంట వేయకుండా పంట మార్పిడి చేసుకోవాలి అన్నారు. ముందుగానే రైతులు వేసవికాలం నందు లోతు దుక్కులు చేసుకోవడం వల్ల పడిన వర్షపు నీరు భూమిలోకి ఇంకేలా చేసుకోవాలని అన్నారు. అలాగే లోతు దుక్కుల వల్ల భూమి గుల్లబారుతుందని, భూమిలో నిద్రావస్తలో ఉన్న కీటకాలు ఎండవేడిమికి నశిస్తాయిని వాటిని నివారించుకోవచ్చని తెలియజేశారు.

# సమస్యలు పరిష్కరించాలని వినతి



నరసాపురం :పలనాడు జ్యోతి: మండలంలోని సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరుతూ టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి, కొవ్వలి ఫౌండేషన్ ఛైర్మన్ కొవ్వలి యతిరాజ రామ్మోహన్ నాయుడుకు యర్రంశెట్టిపాలెం గ్రామ మాజీ సర్పంచి కూనపరెడ్డి వీర వెంకట విజయ రంగారావు మంగళవారం వినతిపత్రం అందజేశారు. మంగళవారం పట్టణంలోని ఏడో వార్డులో కొవ్వలి నాయుడు స్వగృహంలో కొవ్వలి రామ్మోహన్ నాయుడును రంగారావు కలిశారు. యర్రంశెట్టిపాలెం పంచాయతీ పితానిమెరక నుంచి మేడిదివారిమెరక వరకూ 2019లో రూ.2.42 కోట్లతో రోడ్డుకు శంకుస్థాపన చేశారే తప్ప ఇప్పటివరకూ రోడ్డు నిర్మాణ పనులు జరగలేదని, వెంటనే రోడ్డు నిర్మాణ పనులు చేపట్టేందుకు కృషి చేయాలని కోరారు. ఆక్వా రైతులు పండించే పంటను తీసుకువెళ్లేందుకు రుస్తుంబాద గ్రామం మైలాబత్తుల శ్రీనివాస్ ఇంటి నుంచి సెవెంత్ డే స్కూల్ వరకూ పుంతగట్టు దారి అధ్వానంగా ఉందని, వెంటనే కొత్త రోడ్డు నిర్మాణ పనులు జరిపి రైతులకు అండగా నిలవాలని తెలిపారు. నర్సాపురం మున్సిపాల్టీ డ్రెయినేజీ, మురుగునీరు, వ్యర్థాలను రుస్తుంబాద మురుగు కాలువలోకి మళ్లించడం వల్ల, సార్వా, దాళ్వా పంటలు ముంపునకు గురై ఆరేళ్లుగా ఊడ్చడం లేదన్నారు. అదేవిధంగా ఈ మురుగు కాలువ ఆక్రమణలకు గురవ్వడం వల్ల, నీటి పారుదల జరగడం లేదని రంగారావు ఆవేదన వ్యక్తం చేశారు. మురుగు కాలువ ఆక్రమణలు తొలగించి, నర్సాపురం మున్సిపాల్టీ ప్రజల మురుగు నీరు, వ్యర్థాలు మురుగు కాలువలో కలవకుండా చర్యలు తీసుకునేలా కృషి చేయాలని కొవ్వలి రామ్మోహన్ నాయుడుకు రంగారావు తెలిపారు.

# జాతీయ స్థాయి పోటీల్లో ఉత్తమ నాటికగా 'చిగురు మేఘం'



పాలకొల్లు పలనాడు జ్యోతి:పాలకొల్లు కళా పరిషత్ ఆధ్వర్యంలో ఈ నెల 15, 16, 17 తేదీల్లో బస్టాండ్ సెంటర్లోని అడబాల థియేటర్స్ వెనుక ఖాళీ స్థలంలో ఏర్పాటు చేసిన కళావేదికపై 3 రోజులపాటు వైభవంగా నిర్వహించిన జాతీయస్థాయి నాటిక పోటీల్లో అమరావతి ఆర్ట్స్ గుంటూరు వారి 'చిగురు మేఘం' నాటిక ఉత్తమ ప్రదర్శనగా నిలిచింది. పాలకొల్లు కళాపరిషత్ అధ్యక్షులు కెవి.కృష్ణ వర్మ అధ్యక్షతన సోమవారం అర్ధరాత్రి జరిగిన బహుమతి ప్రదానోత్సవ సభ జరిగింది. సంస్థ ఉపాధ్యక్షుడు విటాకుల రమణ స్వాగతం పలుకగా మరో ఉపాధ్యక్షులు కెవిఎస్‌పివిఎన్.వర్మ సభను ప్రారంభించారు. ద్వితీయ ఉత్తమ ప్రదర్శనగా చైతన్య కళా స్రవంతి విశాఖపట్నం వారి (అ)సత్యం నాటిక నిలిచింది. తృతీయ బహుమతి ఉషోదయ కళానికేతన్ కట్రపాడు వారి కిడ్నాప్ నాటిక సాధించింది. జ్యూరీ ప్రదర్శనగా మైత్రి కళానిలయం విజయవాడ వారి బ్రహ్మ స్వరూపం నాటిక బహుమతి సాధించింది. ఉత్తమ రచయితగా అరవింద ఆర్ట్స్ తాడేపల్లి వారి విడాకులు కావాలి నాటిక రచయిత వల్లూరు శివప్రసాద్ ప్రసాద్, ఉత్తమ దర్శకునిగా (అ)సత్యం నాటిక దర్శకుడు పి.బాలాజీ నాయక్ బహుమతి పొందారు. ఉత్తమ నటుడిగా చిగురు మేఘం నాటికలో చెన్నయ్య పాత్రధారి కావూరి సత్యనారాయణ, ఉత్తమ నటిగా ఇది రహదారి కాదు నాటికలో సముద్రాలు పాత్రధారిణి బి.నాగరాణి, ఉత్తమ ప్రతి నాయకుడిగా (అ)సత్యం నాటికలో రఘుపతి పాత్రధారి వై.అనిల్‌కుమార్ ఉత్తమ హాస్య నటునిగా మా ఇంట్లో మహాభారతం నాటికలో వాసుదేవరావు పాత్రధారి పి.పండు బహుమతులు అందుకున్నారు. అలాగే పలు కేటగిరీల్లో పలువురు బహుమతులు అందుకున్నారు. న్యాయం నిర్ణేతలుగా పంపన దయానంద బాబు, గెద్ద వరప్రసాద్, గుత్తు చిన్నారావు వ్యవహరించారు. సభాధ్యక్షులు కృష్ణవర్మ మాట్లాడుతూ పాలకొల్లు ప్రజలు, దాతలు సహాయ సహకారంతో ఈ పరిషత్‌ను దిగ్విజయంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. వారందరికీ ధన్యవాదాలు తెలిపారు. విజేతలకు జిల్లా పరిషత్ మాజీ ఛ్కెర్మన్ మేకా శేషుబాబు, ఎస్‌సి కమిషన్ మాజీ సభ్యులు చెల్లెం ఆనంద ప్రకాష్, జెడ్‌పిటిసి నడపన గోవిందరాజు నాయుడు సత్కరించి మెమెంటోలు అందజేశారు. కార్యక్రమంలో తాడేపల్లిగూడెం బివిఆర్ కళాపరిషత్ అధ్యక్షులు బుద్దాల వెంకట రామారావు, సినీ దర్శకులు కొంగరపి వెంకటరమణ, సంస్థ గౌరవాధ్యక్షుడు మేడికొండ శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి ఎం.సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# పెన్షనర్ల సమస్యలపై హై పవర్ కమిటీ రిపోర్ట్ బహిర్గతం చేయండి



కడప :పలనాడు జ్యోతి: పెన్షనర్ల సమస్యలపై గతంలో బిజెపి ప్రభుత్వం వేసిన హై పవర్ కమిటీ రిపోర్ట్ బహిర్గతం చేయాలని, కనీస పింఛన్ రూ. 9వేలు ఇవ్వాలని పెన్షనర్స్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి రామకృష్ణారెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం పెన్షనర్స్ అసోసియేషన్ కేంద్ర కమిటీ పిలుపుమేరకు కడప పిఎఫ్ ఆఫీస్ ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇపీఎస్ పెన్షనర్లకు పట్ల కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నదని తెలిపారు. పెన్షనర్స్ సమస్యలపై ఢిల్లీలో గత నెలలో జంతర్ మంతర్ దగ్గర మూడు రోజులపాటు ధర్నా నిర్వహించిన సందర్భంలో కేంద్ర మంత్రి దృష్టికి సమస్యలను తీసుకుపోయామని చెప్పారు.

# ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను పాటించండి

## జిల్లాలో పోలింగ్ కేంద్రాల విభజనపై అధికారులు రాజకీయ నాయకులతో సమావేశం

## జిల్లా అధికారులకు కలెక్టర్ జె వెంకట మురళి హెచ్చరిక





పలనాడు జ్యోతి, బాపట్ల జిల్లా బ్యూరో ఇన్ ఛార్జ్, మార్చి 18 ఓటర్లు అధికంగా ఉన్న పోలింగ్ కేంద్రాల విభజనపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి అన్నారు. పోలింగ్ కేంద్రాల విభజనపై రాజకీయ పార్టీల నాయకులు, ఎన్నికల అధికారులతో స్థానిక కలెక్టరేట్లో మంగళవారం ఆయన సమావేశం నిర్వహించారు. పోలింగ్ కేంద్రాల పరిధిలో 1,200లకు మించి ఓటర్లు ఉండరాదనే నిబంధనలను ఉల్లంఘించారాదని కలెక్టర్ చెప్పారు. 1,200 కు పైగా ఓటర్లు ఉంటే మరొక కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని ఎన్నికల కమిషన్ స్పష్టమైన ఆదేశాలు జారీ చేసిందన్నారు. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు పోలింగ్ కేంద్రాల విభజన ప్రక్రియకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు. బాపట్ల జిల్లాలో 12,91,415 ఓటర్లు ఉన్నారన్నారు. అందులో 6,29,578 మంది పురుష ఓటర్లు ఉండగా, 6,61,756 మంది మహిళ ఓటర్లు ఉన్నారని, మిగిలిన 81 మంది ఇతర ఓటర్లు ఉన్నారని వివరించారు. జిల్లా వ్యాప్తంగా 1,510 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయన్నారు. 1,100 ఓటర్లు లోపు ఉన్న పోలింగ్ కేంద్రాలు 1,270 ఉన్నాయన్నారు. 1,101 ఓటర్లకు మించిన పోలింగ్ కేంద్రాలు జిల్లాలో 250 ఉన్నట్లు ప్రాథమికంగా గుర్తించామన్నారు. రానున్న సార్వత్రిక ఎన్నికల నాటికి ఓటర్ల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందన్నారు. ఈ నేపథ్యంలో ఒక వెయ్యికి మించి ఓటర్లు ఉన్న పోలింగ్ కేంద్రాలన్నింటిని గుర్తించి విభజించడానికి ప్రణాళికలు రూపొందించాలన్నారు. అలాగే రెండు కిలోమీటర్లకు మించి పోలింగ్ కేంద్రం ఓటర్లకు దూరంగా ఉండరాదన్నారు. వాటిపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను అనుసరిస్తూ ఎన్నికల అధికారులు బాధ్యతతో విధులు నిర్వర్తించాల్సి ఉందన్నారు. రాజకీయ పార్టీల నాయకులతో ప్రతినెల నియోజకవర్గం, జిల్లా స్థాయిలో సమావేశాలు నిర్వహించాలన్నారు. ఓటర్ల నుంచి వచ్చిన దరఖాస్తులను అధికారులు తక్షణమే పరిశీలించి, వాటికి పరిష్కారం చూపాలని కలెక్టర్ ఆదేశించారు. ఓటు హక్కు కొరకు జనవరి నుంచి ఇప్పటివరకు 2,399 దరఖాస్తులు రాగా 382 పెండింగ్లో ఉన్నాయన్నారు. దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని అధికారులను ఆయన ఆదేశించారు. అధికారులు స్పృహతో పని చేయాలని హెచ్చరించారు. జిల్లాలో 319 మంది ఓటర్లు విదేశాల్లో ఉంటున్నారని చెప్పారు. 2,187 మంది విఐపి ఓటర్లు ఉండగా, దివ్యాంగ ఓటర్లు 14,551 మంది ఉన్నారని చెప్పారు. 4,532 మంది సర్వీస్ ఓటర్లు ఉన్నారని వివరించారు. ప్రతి ఓటరుకు ఆధార్ అనుసంధానం చేయాలన్నారు. ఆధార్ అనుసంధానంలో 1.92 లక్షల ఓట్లు పెండింగ్లో ఉన్నాయని చెప్పారు. తక్షణమే పూర్తి చేయడానికి అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. బి ఎల్ ఓ లకు శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా రెవిన్యూ అధికారి జి గంగాధర్ గౌడ్, ఈఆర్వోలు, ఏఈఆర్వోలు, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు షేక్ షఫీ, బిజెపి నాయకులు రామకృష్ణ, సిపిఎం నాయకులు గంగయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు డి రవికుమార్, ఆమ్ ఆద్మీ పార్టీ నాయకులు బాలాజీ, బి.ఎస్.పి నాయకులు కోటేశ్వరరావు, టిడిపి నాయకులు షేక్ గౌస్ బాషా, వైసిపి నాయకులు ఐ మాల్యాద్రి, జనసేన నాయకులు శివ నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# ఇఫ్కో కిసాన్ సెజ్ అభివృద్ధికి కీలక అడుగులు



నెల్లూరు పలనాడు జ్యోతి మార్చి 18 శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా నెల్లూరు జిల్లాకు తలమానికమైన ఇఫ్కో(ఇఫ్కో ) కిసాన్ సెజ్ అభివృద్ధిలో కీలక ముందడుగు పడింది. జిల్లా సమగ్రాభివృద్ధే లక్ష్యంగా, యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలే ధ్యేయంగా ముందుకు సాగుతున్న నెల్లూరు పార్లమెంట్ సభ్యులు శ్రీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి ఇఫ్కో కిసాన్ సెజ్ లో పరిశ్రమలు తెచ్చేలా ప్రయత్నాలు మొదలు పెట్టారు. ఈ మేరకు మంగళవారం ఢిల్లీలో ఇఫ్కో కిసాన్ సెజ్ ఛైర్మన్ దిలీప్ సంఘాని, ఇఫ్కో సీఈవో డా. ఉదయ్ శంకర్ అవస్థిని ప్రత్యేకంగా కలిశారు. ఈ సందర్భంగా నెల్లూరు జిల్లా కోవూరు అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలోని ఇఫ్కో కిసాన్ సెజ్ కోసం సేకరించిన 2777 ఎకరాల్లో అభివృద్ధి కార్యకలాపాలను చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. మొత్తం భూమిలో 1900 ఎకరాలు సెజ్ నిమిత్తం, 877 ఎకరాలు డొమెస్టిక్ టారిఫ్ ఏరియా కింద ఉందన్నారు.

ఇండియన్ ఫార్మర్స్ ఫెర్టిలైజర్ కోఆపరేటివ్ లిమిటెడ్ (ఇఫ్కో ) ప్రపంచవ్యాప్తంగా ప్రశంసలు పొందిన సహకార సంస్థ అని, వ్యవసాయం, ఇతర పారిశ్రామిక యూనిట్లకు ప్రాధాన్యతనిస్తూ పరిశ్రమలను ప్రోత్సహించడానికి ఎంతో ఉపకరిస్తుందని ఎంపీ వేమిరెడ్డి చెప్పారు. పరిశ్రమలను ప్రోత్సహించడానికి మెరుగైన నిర్వహణ దృష్టి కోసం ఇంకాసెజ్ ను ఇఫ్కో ప్రోత్సహిస్తుందన్నారు.

స్పెషల్ ఎకనమిక్ జోన్ చట్టం, 2005 ప్రకారం నెల్లూరులో 2009లో బహుళ-ఉత్పత్తి 'కిసాన్ సెజ్ ' ఏర్పాటు అయిందన్నారు. ఇఫ్కోలో పరిశ్రమలకు ప్రధాన అవసరాలైన విద్యుత్, నీరు, భద్రత వంటి వసతులు కల్పించేందుకు రూ. 300 కోట్ల వ్యయంతో మౌలిక సదుపాయాలు కల్పించారన్నారు. ప్రస్తుతం ఇఫ్కో కిసాన్ సెజ్‌లో విద్యుత్ సరఫరా, కాంపౌండ్ వాల్, నీరు, మురుగునీటి శుద్ధి కర్మాగారం( ఎస్ టి పి ), అంతర్గత రోడ్లు, తుఫాను నీటి పారుదల వ్యవస్థ, 24 గంటల భద్రత, ప్లగ్ మరియు ప్లే సౌకర్యాలతో పాటు 34,000 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఉపయోగానికి అనువుగా ఉన్న కార్యాలయ స్థలం వంటి మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉన్నాయన్నారు.

ప్రస్తుతం ఇఫ్కో కిసాన్ సెజ్‌లో ప్రపంచ ప్రసిద్ధి చెందిన సిమెన్స్ గమేసా రెన్యూవబుల్ పవర్ ప్రైవేట్ లిమిటెడ్, 2017లో ఏర్పాటై 150 ఎకరాల్లో కార్యకలాపాలు సాగిస్తోందన్నారు. అదేవిధంగా హిందుస్తాన్ కోకా కోలా బెవరేజెస్ లిమిటెడ్ ( హెచ్ సి సి బి), తమ యూనిట్ల కోసం 150 ఎకరాలను తీసుకుందని, దీంతోపాటు ఇతర పెట్టుబడిదారులు కంపెనీలు ఏర్పాటు చేసేందుకు ఆసక్తి చూపుతున్నారని వారి దృష్టికి తెచ్చారు. నెల్లూరు జిల్లాలో నైపుణ్యాలున్న యువతకు కొరత లేదని, ఇఫ్కో సెజ్‌లో పరిశ్రమలు ఏర్పాటయితే.. జిల్లాలో వేలాదిమంది యువతకు ఉద్యోగ అవకాశాలు ఏర్పడతాయని ఆయన పేర్కొన్నారు. స్థానికులకు ఉపాధి మెరుగుపడుతుందని వివరించారు. తద్వారా జిల్లా పారిశ్రామికంగా అభివృద్ధి చెంది ప్రజల జీవన ప్రమాణాలు మెరుగవుతాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.కాబట్టి ఇఫ్కో సెజ్‌లో తగిన ప్రాజెక్టులు ఏర్పాటు అయ్యేలా అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆయన అభ్యర్థించారు. ఎంపీ వేమిరెడ్డి విజ్ఞప్తులపై సానుకూలంగా స్పందించిన వారు.. ఇఫ్కో కిసాన్ సెజ్ లో పరిస్థితిని పరిశీలిస్తామన్నారు. తప్పకుండా సెజ్ భూములను అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తామని స్పష్టం చేశారు.

# హమాలీ కార్మికుల సంక్షేమానికి వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలి



కర్నూలు :పలనాడు జ్యోతి: హమాలి కార్మికుల సంక్షేమానికి వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలని ఆ సంఘం గౌరవ అధ్యక్షులు టి .రాముడు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం కర్నూలు వ్యవసాయ మార్కెట్ యార్డులో ఉన్న ఉల్లి, వాము పట్టుబడి హమాలి యూనియన్ విస్తృత సమావేశం కార్మిక కర్షక భవన్ లో యూనియన్ కార్యదర్శి పి. చిన్న బడేసా అధ్యక్షతన జరిగింది. సమావేశానికి యూనియన్ గౌరవాధ్యక్షులు టి. రాముడు. సిఐటియు నగర అధ్యక్ష కార్యదర్శులు ఆర్. నరసింహులు సి. యచ్. సాయిబాబాలు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చాలా కాలంగా హమాలీ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి వారి కుటుంబాలను ఆదుకోవాలని సిఐటియుగా అనేక పోరాటాలు చేయడం జరిగిందని గుర్తు చేశారు. కానీ నేడు అధికారంలో ఉన్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఉన్న కార్మిక హక్కులను కాలరాసే విధంగా యజమానులకు అనుకూలంగా కార్మికులను బానిసలుగా మార్చే విధంగా నాలుగు లేబర్ కోడ్ లు తీసుకు వస్తున్నాయని వాటిని ఎదుర్కొనేందుకు కార్మిక వర్గం మొత్తం ఐక్యం కావాల్సిన అవసరం ఉందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్లో లేబర్ కోడ్ లను ప్రవేశపెడితే రాష్ట్రంలో అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వం కార్మికుల పక్షాన నిలబడి వ్యతిరేకించాలని లేదంటే కార్మికుల ఆగ్రహానికి గురికాక తప్పదని కూటమి ప్రభుత్వాన్ని హెచ్చరించారు, హమాలి కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి వారి సంక్షేమానికి పాటుపడాలని అన్నారు ఈ సమావేశం లో యూనియన్ అధ్యక్షులు గౌస్ పీరా, పి.మౌలాలి, శ్రీను, ఎల్లారాముడు, నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

ఎడిటర్ : రామిసెట్టి శ్రీనివాసరావు RNI. No. APTEL/2023/86199
పలనాడు జ్యోతి
అక్షరమే ఆయుధంగా...
తెలుగు దినపత్రిక
బుధవారం.19.03.2025

# రాజమండ్రి టూటౌన్ సిఐగా శివగణేష్ బాధ్యతలు



రాజమహేంద్రవరం:జిల్లా పలనాడు జ్యోతి: మార్చ్:18, టూటౌన్ సిఐగా పి. శివ గణేష్ బాధ్యతలు స్వీకరిం చారు. ఆయనకు కాకినాడ నుంచి ఆయనను, ఏలూరు రేంజ్ ఐజి జివిజి అశోక్ కుమార్ రాజమండ్రి టూ టౌన్ ఇన్స్పెక్టర్ గా నియ మిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఇప్పటివరకు, మహిళా పోలీసు స్టేషన్ సిఐ మంగాదేవి ఇన్ ఛార్జిగా బాధ్యతలు నిర్వహించారు. ఆమె నుంచి శివగణేష్ బాధ్యతలు స్వీకరించారు. సందర్భంగా శాంతి భద్రత పరిరక్షణ, అసాంఘిక కార్యకలా పాలకు కట్టడి చేయడమే ప్రధాన లక్ష్యమని సిఐ శివ గణేష్ తెలిపారు.

# రేపు శ్రీవారి అర్జిత సేవా టికెట్లు విడుదల



తిరుమల జిల్లా పలనాడు జ్యోతి: మార్చ్:18,, ఏపీ: తిరుమల శ్రీవారి టిక్కెట్లు రేపు విడుదల కానున్నాయి. సుప్రభాతం, తోమాల, అర్చన, అష్టదళ పాదపద్మారాధన సేవలకు సంబంధించి జూన్ నెల కోటాను ఉదయం 10 గంటలకు ఆన్లైన్లో విడుదల చేస్తామని టి టి డి వెల్లడించింది. ఈ టికెట్ల లక్కీ డిప్ రిజిస్ట్రేషన్ కోసం మార్చి 18, 19,20వ తేదీల్లో ఉదయం10 గంటలకు ఆన్ లైన్ లో నమోదు చేసుకోవచ్చని వివరించింది. అధికారిక వెబ్ సైట్ ను ఉపయోగించాలని సూచించింది.

# ఫిర్యాదులను సకాలంలో పరిష్కరించాలి : ఆర్డిఓ



నరసాపురం :పలనాడు జ్యోతి: మార్చ్:18, పిజిఆర్ఎస్ కార్యక్రమంలో అర్జీదారుల నుంచి వచ్చిన ఫిర్యాదులను నిర్ధేశించిన గడువులోగా పరిష్కారం చేయాలని సంబంధిత శాఖల అధికారులను ఆర్డిఓ దాసిరాజు ఆదేశించారు. సోమవారం సబ్ కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజాఫిర్యాదుల వ్యవస్థ కార్యక్రమంలో నరసాపురం రెవెన్యూ డివిజన్ పరిధిలో 40 ఫిర్యాదులు అర్జీదారుల నుంచి స్వీకరించడం జరిగిందని ఆర్డిఓ తెలిపారు. ఫిర్యాదుదారులతో స్వయంగా మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా ఫిర్యాదుల పరిష్కార విధానం ద్వారా ప్రజల నుంచి వేదిక ద్వారా ఫిర్యాదుదారుల నుంచి స్వీకరించిన అర్జీలను నిర్ధేశించిన గడువులోగా పరిష్కరించాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. వివిధ శాఖల డివిజన్, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలపై ప్రత్యేక దృష్టి: కలెక్టర్



కాకినాడ : పలనాడు జ్యోతి: మార్చ్:18, పిజిఆర్ఎస్కు వస్తున్న వినతులకు సంబంధించిన సమస్యలను పరిష్కరించేందుకు అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్ షాన్మోహన్ సగిలి ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లో నిర్వహించిన పిజిఆర్ఎస్ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ రాహుల్మీనా, డిఆర్ఒ జె.వెంకటరావు, హౌసింగ్ పీడీ ఎన్వివి. సత్యనారాయణ, కెఎస్ఇజడ్ ఎస్డిసి కెవి. రామలక్ష్మి, సిపిఒ పి.త్రినాథ్, బిసి కార్పొరేషన్ ఇడి ఎ.శ్రీనివాసరావులతో కలిసి ఆయన వినతులు స్వీకరించారు. ఈ అర్జీలను ఆయా శాఖల అధికా రులకు సూచిస్తూ వాటిపై సత్వరం సమగ్రమైన, సంతృప్తికరమైన పరిష్కారాలు అందించాలని ఆదేశించారు. ఈ వినతులకు అధిక ప్రాధాన్యత నిచ్చి పరిష్కరానికి అధికారులు తగిన చర్యలు చేపట్టాలన్నారు.

# శ్రీ సత్యదేవా నర్సరీ సందర్శించిన డాక్టర్ గిరీష్ కుమార్ సంఘీ



రాజమహేంద్రవరం:పలనాడు జ్యోతి: మార్చ్:18, రాజమహేంద్రవరం రూరల్ , సంఘీ గ్రూప్ ఆఫ్ కంపెనీస్ అధినేత డాక్టర్ గిరీష్ కుమార్ సంఘీ కడియం మండలం కడియపులంక లో గల శ్రీసత్యదేవా నర్సరీ (పుల్లా వీర వెంకట్రావు) సందర్శించారు. సత్యదేవా నర్సరీ అధినేత మేనేజింగ్ డైరెక్టర్, ఐఎన్ఏ మాజీ కార్యదర్శి పుల్ల వీర వెంకట్రావు ఆయన ను స్పైడర్ లిల్లీ (మలేషియా) అనే కొత్త మొక్కను ఇచ్చి స్వాగతం పలికారు. ఈసందర్భంగా డాక్టర్ గిరీష్ కుమార్ సంఘీ మాట్లాడుతూ భారతదేశం లోనే అత్యంత గుర్తింపు పొందిన నర్సరీ అయిన సత్యదేవ నర్సరీని సందర్శించడం ఎంతో సంతోషంగా ఉందని, తమకు కావలసిన కొన్ని ఫల, పుష్ప మొక్కలను కొనుగోలు చేశామని అన్నారు. ఈ కార్యక్రమంలో పుల్లా శ్రీకాంత్, పి దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ఆధునిక వైద్యంపై అవగహన కలిగి ఉండాలి



రాజమహేంద్రవరం: పలనాడు జ్యోతి: మార్చ్:18, ఆధునిక వైద్యంపై ప్రతి ఒకరు అవగాహన కలిగి ఉండాలని గేమ్స్ కార్డియాలజిస్టు ఎం.ఎస్. రామారాజు పేర్కొన్నారు. ఆదివారం స్థానిక ఇండియన్ మెడికల్ అసోసియేషన్ హాల్ నందు బొల్లినేని(కిమ్స్)హాస్పిటల్స్ మరియు రాజమండ్రి ఐఎంఏ సంయుక్తంగా నిర్వహించిన మెగా సెమినార్ కార్యక్రమానికి ఉభయగోదావరి జిల్లాల నుండి సుమారు 350మందిఏ్ వైద్యులు హాజరై విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో కార్డియాలజిస్టు ఎం.ఎస్. రామారాజు, డాక్టర్ సతీష్, కిమ్స్ నెఫ్రాలజిస్ట్ డాక్టర్ వెంటూరి సుధాకర్ లు ఆధునిక వైద్యం పై అవగాహన కల్పించారు

# బకాయిలు చెల్లించాలని పెన్షనర్ల వినతి



శ్రీకాకుళం : పలనాడు జ్యోతి: మార్చ్:18, పెన్షనర్ల బకాయిలను తక్షణమే చెల్లించాలని విశ్రాంత ఎంప్లాయిస్ అసోసియేషన్ ప్రతినిధులు కోరారు. జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (మీకోసం)లో వినతిపత్రం అందజేశారు. కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్, డిఆర్ఓ వెంకటేశ్వరరావులు ప్రజల నుంచి వినతులను స్వీకరించారు. జిల్లావ్యాప్తంగా వివిధ సమస్యలతో కూడిన 184 వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా విశ్రాంత ఎంప్లాయిస్ అసోషియేషన్ ప్రతినిధులు కె.సోమసుందరరావు, పి.ఎస్.ప్రసాదరావు, విశ్రాంత ఎంప్లాయిస్ జెఎసి చైర్మన్ చౌదరి పురుషోత్తంనాయుడు పెన్షనర్లు పడుతున్న ఇబ్బందులను కలెక్టర్కు వివరించారు. వాటిని వెంటనే ప్రభుత్వం చెల్లించేలా తోడ్పాటు అందించాలని కోరారు. అలాగే పెన్షనర్లకు, అడిషనల్ క్వాంటం 70 ఏళ్లు పూర్తయిన వారికి 10 శాతం, 75 ఏళ్లు పైబడ్డ వారికి 15 శాతం పాత పద్ధతినే పునరుద్ధరించాలని కోరారు. ఇహెచ్ఎస్ స్కీమ్ ద్వారా విశ్రాంత ఉద్యోగులు చికిత్సలు పొందలేని పరిస్థితి ఏర్పడిందన్నారు. వృద్ధాప్యం, తీవ్ర ఆరోగ్య సమస్యలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వివరించారు. అందువల్ల ఇహెచ్ఎస్ స్కీమ్ను పనరుద్ధరించాలని కోరారు. వంశధార ఎడమ కాలువను ఇచ్ఛాపురం వరకు పొడిగించేందుకు ప్రభుత్వం తోడ్పాటు అందించాలని మహేంద్ర రైతు సంఘం ప్రతినిధులు కామేశ్వరరావు, హేమారావు చౌదరి, బాలకృష్ణ కోరారు. ఆమదాలవలస నియోజకవర్గం పరిధిలో వైసిపి కార్యకర్తలను లక్ష్యంగా చేసుకుని దాడులు చేస్తున్నారని, వాటిని అరికట్టేందుకు చర్యలు తీసుకోవాలని సమన్వయకర్త చింతాడ రవికుమార్ ఫిర్యాదు అందజేశారు. వంశధార నిర్వాసిత గ్రామాల్లో పరిహారం చెల్లించకుండా సాంకేతిక కారణాలను చూపించి నిలుపుదల చేశారని, దీనివల్ల ప్రభుత్వం అందించాల్సిన ప్యాకేజీ పొందలేకపోయామని సంకిలికి చెందిన బెవర షన్ముఖరావు వినతిపత్రం అందజేశారు. వీటితో పాటు వ్యక్తిగత సమస్యలు, సామాజిక అవసరాలు తీర్చాలని పలువురు వినతులను అందజేశారు. కార్యక్రమంలో డిప్యూటీ కలెక్టర్ పద్మావతి, డిఆర్డిఎ పీడీ కిరణ్ కుమార్, జెడ్పి సిఇఒ ఎల్.ఎన్.వి.శ్రీధర్రాజు, డిఎంహెచ్ఓ డాక్టర్ బాలమురళీకృష్ణ, డిసిహెచ్ఎస్ డాక్టర్ కళ్యాణ్బాబు, ఉద్యానవనశాఖ అధికారి ప్రసాదరావు పాల్గొన్నారు.

# నేటి నుంచి ప్రభుత్వ ఉద్యోగులకు కంప్యూటర్ శిక్షణ

శ్రీకాకుళం:పలనాడు జ్యోతి: మార్చ్:18,ప్రభుత్వ శాఖల్లో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులకు ఈనెల 18 నుంచి 22వ తేదీ వరకు కంప్యూటర్ శిక్షణ ఇస్తున్నట్లు కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ తెలిపారు. ప్రతి శాఖ నుంచి ఇద్దరు, ముగ్గురికి ఈ శిక్షణ ఉంటుందన్నారు. జెడ్పి సమావేశ మందిరంలో పలు శాఖల అధికారులతో సోమవారం మాట్లాడారు. శాఖల వారీగా శిక్షణకు హాజరయ్యే ఉద్యోగుల వివరాలు అందజేయాలని సూచించారు. కంప్యూటర్ శిక్షణలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, పవర్ పాయింట్ ప్రజెంటేషన్, ఎక్సెల్ షీట్స్, అడ్వాన్స్ టూల్స్పై శిక్షణ ఉంటుందని వివరించారు.

# నియోజకవర్గంలో వంద పడకల హాస్పిటల్ నిర్మాణం క్వాలిఫైడ్ వైద్యులను నియమించాలి - ఎమ్మెల్యే చిర్రి





ఏలూరు పలనాడు జ్యోతి: మార్చ్:18, ఏలూరు జిల్లా పోలవరం నియోజకవర్గం శాసనసభ్యులు అమరావతి/అసెంబ్లీ సమావేశాలలో పోలవరం నియోజకవర్గం ఏజెన్సీ ప్రాంతాలలో సరైన వైద్య సదుపాయం లేక అనేక ఇక్కట్లు పడుతున్నారని, వారికి అందుబాటులలో గత ప్రభుత్వంలో అనగా కొయ్యలగూడెం మండలం, బుట్టాయి గూడెం మండలం, టి.నర్సాపురం మండలలో నిర్మాణం ప్రారంభించి బేస్మెంట్ వరకే అయిన పరిస్థితి, కొన్నిటికి అవి కూడా లేని పరిస్థితి.ఏదేమైనాప్పటికీ ఏజెన్సీ ప్రాంతాల్లో ప్రజలు నలిగిపోతున్నారు,ఆ ఇబ్బందిని గుర్తించి త్వరితగతిన వంద పడకల హాస్పిటల్స్ నిర్మాణం పున ప్రారంభించాలని,అలాగే సరైన వైద్యనిపులను నియమించాలని అసెంబ్లీలలో గళం విప్పిన పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు

# ప్రభుత్వ పాఠశాలలో శానిటేషన్కార్మికులసమస్యలు పరిష్కరించాలని సి ఐ టి యు జిల్లా కార్యదర్శిబిపూర్ణిమరాజ్

రాజమహేంద్రవరం:పలనాడు జ్యోతి: మార్చ్:18, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పాఠశాలల, కళాశాల శానిటేషన్ వర్కర్స్ యూనియన్ (సిఐటి యు )ప్రభుత్వ పాఠశాలలో శానిటేషన్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి బి.పూర్ణిమ రాజు మాట్లాడు తూ సమాజంలో అట్టడుగున ఉన్నటువంటి పేద వర్గాల వారు ప్రభుత్వ పాఠశాల, కళాశాలల్లో అనేక దశాబ్దాలుగా శానిటేషన్ కార్మికులుగా అతి తక్కువ రూ.6,000 వేల వేతనాలతో పనిచేస్తున్నారు అని.వారికి కనీస వేతనం 26,000 ఇవ్వాలని ,ప్రతీ నెలా 5 వత్సారీఖు లోపల జీతాలు ఇవ్వాలని, 300 మంది విద్యార్థులకు ఒక శానిటరీ వర్కర్ ను నియమించారు అని దీనితో కార్మికులపైన పనిభారం పెరిగింది అని




పనిభారం తగ్గించాలని, 50 మంది విద్యార్థులకు ఒక వర్కర్ను నియమించాలని, ప్రమాద భీమా సౌకర్యం కల్పించాలని, ఈ ఎస్ ఐ,పీ. ఎఫ్ సౌకర్యాలు కల్పించాలని,2 జతల యూనిఫాం ఇవ్వాలని,చనిపోయిన కార్మికుల కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం డిస్ట్రిక్ట్ రెవిన్యూ ఆఫీసర్ టి.సీతారామ మూర్తి గారికి వినతి పత్రం అందజేశారు.

ఆయన సానుకూలంగా స్పందిస్తూ కలెక్టర్ గారికి తెలియజేస్తాను అన్నారు.ఈకార్యక్రమంలో లో యూనియన్ నాయకులు కే.సరోజ,బి. వేణు, ఎం.నందన, ఎం.శ్రీ లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

# గోపాలపురంలో డయేరియా కలకలం

గోపాలపురంపలనాడు జ్యోతి: మార్చ్:18, మండలంలో డయేరియా ప్రబలింది. మూడు రోజుల వ్యవధిలో సుమారు 32 డయేరియా కేసులు గోపాలపురం సామాజిక ఆరోగ్య కేంద్రంకు రాగా పేషెంట్లకు వైద్యం అందించారు. వైద్యం పొందిన వారిలో 25 మంది కోల్కోవడంతో డిశ్చార్జ్ చేయగా ఏడుగురు ప్రస్తుతం వైద్యం పొందుతున్నారని, వీరి ఆరోగ్యం కూడా నిలకడగా ఉందని డిఎం అండ్ హెచ్ఓ కె.వెంకటేశ్వరరావు ఆదివారం తెలిపారు. డిప్యూటీ డిఎం హెచ్ఓ జె.సంధ్యతో కలిసి గోపాలపురం సామాజిక ఆరోగ్య కేంద్రంలో వైద్యం పొందుతున్న డయోరియా పేషంట్లను ఆదివారం ఆయన పరిశీలించారు. పేషంట్లను ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. పిహెచ్సి డాక్టర్లు, సిబ్బందితో సమావేశం ఏర్పాటు చేసి డయేరియా కేసులపై ఆరా తీశారు. డయేరియా కేసు నమోదైన గ్రామాల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, గ్రామాలలో చేయవలసిన సర్వేలు, విధివిధానాలను వారికి వివరించారు. అనంతరం విలేకరులతో డిఎం అండ్ హెచ్ఓ మాట్లాడారు. గత కొన్ని రోజులుగా మండలంలో సామాజిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని అన్నదేవరపేట పి హెచ్సి, హుకుంపేట పి హెచ్సి పరిధిలో సుమారు 30 డయోరియా కేసులు నమోదైనట్లు తెలిపారు.



తాళ్లపూడి మండలం తిరుగుడుమెట్టలో 1 కేసు నమోదైనట్టు తెలిపారు. వారందరికీ గోపాలపురం సామాజిక ఆరోగ్య కేంద్రంలో వైద్యం అందించినట్లు తెలిపారు. మండలంలో పొగాకు పనులకు వచ్చిన కూలీలకు డయోరియా వచ్చినట్లు తెలిపారు. అందుకు గల కారణాలు తెలుసుకునేందుకు, డయేరియా కేసులు గుర్తించేందుకు 20 ప్రత్యేక మెడికల్ టీములు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పది మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. జిల్లా ఎపిడమాలజిస్ట్, ఎపిడెమిక్ టీములు వాటర్, స్టూలు శాంపిల్స్, పరీక్షలు నిర్వహిస్తారని తెలిపారు. గ్రామాలలో సర్వే లైన్స్ వైద్య సిబ్బంది డయేరియా కేసులపై సర్వే చేయనున్నట్లు తెలిపారు. ఆర్డబ్ల్యుఎస్, డిపిఒ, ఫుడ్ ఇన్స్పెక్టర్ అధికారులకు సమాచారం అందించినట్లు తెలిపారు. ఏదైనా అనుమానం ఉన్న, వాంతులు, విరేచనాలు లక్షణాలు ఉన్నవారు వెంటనే వైద్య సిబ్బందిని సంప్రదించాలని సూచించారు.ప్రభుత్వాసుపత్రిని సదర్శించిన ఆర్డిఓగోపాలపురం సామాజిక ఆరోగ్య కేంద్రంలో వైద్యం పొందుతున్న డయేరియా పేషెంట్ల వద్దకు కొవ్వూరు ఆర్డిఓ రాణి సుస్మిత ఆదివారం రాత్రి వచ్చి ఆరోగ్య పరిస్థితుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ డయేరియా నమోదైన అన్ని గ్రామాల నుండి రెవెన్యూ, వ్యవసాయ శాఖ, పలు శాఖ అధికారులతో కలిసి సాయిల్ టెస్ట్, వాటర్ టెస్ట్, పొగాకు శాంపిల్స్ కలెక్ట్ చేసి టెస్టులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆర్డిఓ వెంట తహశీల్దారు అజరు బాబు, వ్యవసాయ శాఖ ఏడి చంద్రశేఖర్, ఎఓ రాజారావు, ఆర్ఐ హరీష్, డాక్టర్ దేవిశ్రీ పాల్గొన్నారు.

# ప్రమాదరహిత పరిశ్రమలు నిర్వహించాలి

భీమవరంపలనాడు జ్యోతి: మార్చ్:18, పరిశ్రమలను ప్రమాదరహితంగా నిర్వహించేందుకు నిబంధనల మేరకు మాక్ డ్రిల్ నిర్వహించి, అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం స్థానిక కలెక్టరేట్లో కలెక్టర్ అధ్యక్షతన జిల్లా క్రైసిస్ గ్రూప్ సభ్యులు, పరిశ్రమల ప్రతినిధులతో కలిసి జిల్లా క్రైసిస్ గ్రూప్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ నాగరాణి మాట్లాడుతూ జిల్లాలో ఉన్న 54 పరిశ్రమలలో జిల్లాస్థాయి కమిటీ 50 పరిశ్రమలను తనిఖీ చేయడం జరిగిందని, వీటిలో ఐదు పరిశ్రమలు పనిచేయడం లేదన్నారు. తనిఖీల్లో 45 పరిశ్రమల్లో గుర్తించిన లోపాలను సంబంధిత యాజమాన్యాలకు తెలియజేయడం జరిగిందన్నారు. వాటిలో 15 ఫ్యాక్టరీల యజమాన్యం లోపాలను సరిచేసి నివేదికను అందజేయడం



జరిగిందని తెలిపారు. ఈ సమావేశంలో డిప్యూటీ చీఫ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ కె.శ్రీనివాసరావు, జిల్లా పరిశ్రమల శాఖ అధికారి యు.మంగపతి రావు, పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ ఇఇ కె.వెంకటేశ్వరరావు, జిల్లా అగ్నిమాపక శాఖ అధికారి ఏ.శ్రీనివాసరావు, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జెడ్.వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.రాష్ట్ర ప్రభుత్వం అందుబాటులో తీసుకొచ్చిన మనమిత్ర వాట్సాప్ పౌర సేవలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు. సోమవారం జిల్లా కలెక్టరేట్లో మనమిత్ర – ప్రజల చేతిలో ప్రభుత్వం సమాచారం గోడ పత్రికను జిల్లా కలెక్టర్ నాగరాణి చేతుల మీదుగా ఆవిష్కరించారు. నరసాపురంలో నిర్వహించే హ్యాండీ క్రాఫ్ట్స్ ఎక్స్ పోను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు. న్యూఢిల్లీ ఎక్స్పోర్ట్ ప్రమోషన్ కౌన్సిల్ ఫర్ హ్యాండీక్రాఫ్ట్స్ వారి ఆధ్వర్యంలో నరసాపురంలో నిర్వహించనున్న హ్యాండీక్రాఫ్ట్స్ ఎక్స్ పో గోడ పత్రికను సోమవారం జిల్లా కలెక్టరేట్లో ఆవిష్కరించారు. ఈనెల 21 నుంచి 25 వరకు ఉదయం 11 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు నరసాపురం రుస్తుంబాధ కొత్త కాలవ రోడ్డులోని ఇంటర్నేషనల్ లేస్ ట్రేడ్ సెంటర్లో జరుగుతుందన్నారు.

పలనాడు జ్యోతి
తెలుగు దినపత్రిక
బుధవారం.19.03.2025

# స్వచ్ఛమైన ఓటర్ల జాబితా తయారీలో రాజకీయ పార్టీల ప్రతినిధులు సహకారం అందించాలి : కలెక్టర్



కృష్ణా :పలనాడు జ్యోతి: స్వచ్ఛమైన ఓటర్ల జాబితా తయారీతో పాటు అవసరమైన పోలింగ్ కేంద్రాల ఏర్పాటుకు సహకారం అందించాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ రాజకీయ పార్టీల ప్రతినిధులను కోరారు. మంగళవారం నగరంలో జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ వారి చాంబర్లో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఎన్నికల అంశాలపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి మాట్లాడుతూ ఎన్నికల సమయంలోనే కాకుండా అంతకు ముందుగా కూడా ఓటర్ల జాబితా స్వచ్ఛీకరణ, క్లెయిములు, అభ్యంతరాల పరిష్కారం, అదనపు పోలింగ్ కేంద్రాల ఏర్పాటు, మార్పు వంటి అంశాలపై తగిన సలహాలు, సూచనలు తీసుకొని అందుకు అనుగుణంగా తగిన చర్యలు తీసుకోవాలని భారత ఎన్నికల సంఘం ఆదేశించిందన్నారు. ఆమేరకు ఇకపై ప్రతి నెల గుర్తింపు పొందిన వివిధ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించి వారి అభిప్రాయాలను తీసుకొని ఎప్పటికప్పుడు అవసరమైన చర్యలు తీసుకుంటామన్నారు. రాజకీయ పార్టీల ప్రతినిధులు చురుగ్గా ఉండి వారి దృష్టికి వచ్చిన ఎన్నికల అంశాలు ఏమైనా ఉంటే వాటిని సమావేశంలో తెలియజేయాలన్నారు. ఓటర్ల జాబితాను ఎప్పటికప్పుడు సరిదిద్దడం వలన స్వచ్ఛమైన ఓటర్ల జాబితా తయారవుతుందని తద్వారా రాజకీయ పార్టీలకు ఓటర్ల జాబితా పై విశ్వాసం కలుగుతుందన్నారు. ఎన్నికల సమయంలో హడావుడి చేయకుండా ముందుగానే పోలింగ్ కేంద్రాల్లో ర్యాంపు, మరుగుదొడ్లు తదితర కనీస సదుపాయాలు ఎవరికి ఇబ్బంది లేకుండా ముందుగానే కల్పించేందుకు అవకాశం కలుగుతుందన్నారు. పోలింగ్ కేంద్రాలుగా ఉన్న పాఠశాలల్లో అవసరమైన మరమతులు చేపట్టి కావలసిన సదుపాయాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ఎక్కడైనా బూత్ స్థాయి అధికారుల ఖాళీలు ఉంటే వాటన్నింటిని కూడా భర్తీ చేస్తామని, ప్రతి బిఎల్ఓ కు ఒక బూత్ స్థాయి ఏజెంట్ను రాజకీయ పార్టీల తరఫున తప్పనిసరిగా నియమించి ఆ జాబితాను అందజేయాలన్నారు. జాబితా సరిగా ఉందో లేదో ఎప్పుడైనా సరే తనిఖీ చేసేందుకు వీఎల్వోలు బిఎల్ ఏ లు ఇరువురు కలిసి పరిశీలించవచ్చున్నారు. కొత్తగా ఇల్లు గాని ఇళ్ల సముదాయాలు గాని ఏర్పడినప్పుడు ఎటువంటి జాప్యం లేకుండా అక్కడి ఓటర్లను సమీపంలోని పోలింగ్ కేంద్రంలో సర్దుబాటు చేసే అవకాశం లేకపోవడం వలన వారికోసం కొత్తగా పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయవలసి ఉంటుందన్నారు. చివరి నిమిషంలో ఒత్తిడి లేకుండా, 18 సంవత్సరాలు నిండిన యువతి యువకులు ఓటు హక్కు పొందవచ్చని, ఇందుకోసం వారు ఆన్లైన్ లో కూడా దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. తెలుగుదేశం పార్టీ ప్రతినిధి దిలీప్ కుమార్ మాట్లాడుతూ మచిలీపట్నం నగరంలో ఒక వీధిలో ఉండే ఇంటి నంబర్ల ఓటర్లందరూ ఒకే పోలింగ్ కేంద్రంలో ఉండేలాగా తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రస్తుతం ఒకే వీధిలోని ఇంటి నెంబర్ల ఓటర్లు వేరు వేరు కూలింగ్ కేంద్రాల్లో ఉండడం వలన పోలింగ్ శాతం తగ్గడానికి కారణం అవుతుందన్నారు. కలెక్టరేట్ చుట్టూ ఉన్న ఇంటి నెంబర్ల ఓటర్ల పేర్లు వేరువేరు పోలింగ్ కేంద్రాల్లో ఉండడంతో ఆ పోలింగ్ కేంద్రాల్లో పోలింగ్ శాతం తగ్గిందన్నారు. సిపిఎం ప్రతినిధి కొడాలి శర్మ మాట్లాడుతూ గోసంఘం ఇళ్ల సముదాయం–టిడ్ కో ఇళ్లలో 854 కుటుంబాలు ఉన్నాయని దాదాపు 2500 ఓట్లు ఉన్నందున వారికి ప్రత్యేకంగా 3 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయాలని కోరారు. అలాగే రుద్రవరంలో కూడా 1400 జి ప్లస్ త్రీ ఇల్లు ఉన్నాయని వారికి కూడా కొత్తగా పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయాలన్నారు. చిన్నకరగ్రహారం లో ఇళ్ళ సముదాయానికి కూడా కొత్తగా పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయాలని వారు కోరారు. పోలింగ్ సమయంలో పోలింగ్ కేంద్రంలోఎదురయ్యే ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని కేంద్రంలో రాకపోకలకు వేరువేరుగా 2 ద్వారాలు ఏర్పాటు చేస్తే బాగుంటుందని సలహా ఇచ్చారు. ఈ విషయమై జిల్లా ఎన్నికల అధికారి వెంటనే స్పందిస్తూ ప్రతినిధుల అభిప్రాయాలను పరిగణలోకి తీసుకుని తగిన చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఈ సమావేశంలో డిఆర్ఓ చంద్రశేఖర రావు, సిపిఐఎం, బిజెపి, బిఎస్పి,తెలుగుదేశం, వైఎస్ఆర్సిపి, జనసేన పార్టీల ప్రతినిధులు కొడాలి శర్మ , పి వి గజేంద్ర రావు, ఎస్ బాలాజీ, బి ఎం బి దాస్–దిలీప్ కుమార్, షేక్ సిలార్ దాదా, వెంకట్, కలెక్టరేట్ ఎన్నికల విభాగం అధికారులు శ్యామ్ నారాయణ పాల్గొన్నారు.

# ప్రజా చైతన్యయాత్ర నుంచి....

**అటవీ పోడు భూములకు హక్కు పట్టాలివ్వాలి.**

**అన్ని గ్రామాలలో మౌలిక సదుపాయాలు కల్పించాలి..**

**సిపిఎం ఆధ్వర్యంలో రెండో రోజు కొనసాగిన ప్రజా చైతన్య యాత్ర...**




పోలవరం/బుట్టాయగూడెం, మార్చి18,(పలనాడు జ్యోతి ప్రతినిధి) : జాతీయ అటవీ హక్కు గుర్తింపు చట్టం 2006ను పటిష్టంగా అమలు చేయాలని సిపిఎం బుట్టాయగూడెం మండల కార్యదర్శి తెల్లం రామకృష్ణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సిపిఎంపార్టీ ఆధ్వర్యంలో రెండో రోజు మంగళవారం మండలం లోని పులిరాముడుగూడెం, కోటరామచంద్రపురం, ఆచ్చయ్యపాలెం,నూతి రామన్నపాలెం, మంగయ్యపాలెం, నిమ్మలగూడెం పంచాయతీలు రామన్నగూడెం పునరావాస కాలనీలలో ప్రజా చైతన్య యాత్ర కొనసాగింది. ఈ యాత్రలను ఉద్దేశించి యాత్ర బృందం నాయకులు తెల్లం రామకృష్ణ మాట్లాడుతూ తాతముత్తాతల కాలం నుంచి అడవినే నమ్ముకుని పోడు వ్యవసాయం చేస్తూ జీవనం కోనసాగిస్తున్న ఆదివాసీ గిరిజనులకు పోడు పట్టాలు ఇవ్వకుండా ప్రభుత్వాలు తాత్సారం చేస్తున్నాయని విమర్శలు చేశారు. పోడు సాగుదార్లు వ్యక్తి గత క్లయిమ్ చేసినా ఫారెస్ట్,రెవిన్యూ అధికారులు సర్వేల పేరుతో జాప్యం చేయడం దుర్మార్గం అన్నారు. రాష్ట్ర అటవీ శాఖా మంత్రి డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అన్నింట్లో భాగస్వామ్యం అయ్యి తన శాఖా పనులు చేయడం లేదని విమర్శలు చేశారు. పోడు భూములు సాగు చేస్తున్న వారికి ఆదివాసీ దినోత్సవసందర్భంగా హక్కు పట్టాలు ఇచ్చేవారని గుర్తు చేశారు. కూటమి ప్రభుత్వం ఆదివాసీల అభివృద్ధి అంటూనే హక్కు పట్టాలు ఇవ్వడం లేదని అన్నారు. తక్షణమే పోడు భూములకు పట్టాల కోసం క్లయిమ్ చేసిన వారందరికీ జాతీయ అటవీ హక్కు గుర్తింపు చట్టం 2006 ప్రకారం హక్కు పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అనంతరం పోలవరం మండల కార్యదర్శి కారం భాస్కర్ మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతంలో అన్ని గ్రామాలలో సీసీ రోడ్లు, డ్రైన్లు పూర్తిగా లేవన్నారు. 77ఏళ్ల స్వతంత్ర భారత దేశంలో ఇంకా సరైన రోడ్లు, డ్రైన్లు లేని గ్రామాలు ఉన్నాయని అన్నారు. అన్నిగ్రామాలకు మౌలిక సదుపాయాలు కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. మండలం లోని కామయ్యకుంట, రెడ్డి కోపల్లి, గోగుమిల్లి ప్రాంతాలకు బస్సు సౌకర్యం కల్పించాలని అన్నారు. రోడ్లు లేవని సాకుతో బస్సు సర్వీస్ ను నిలిపిన ప్రభుత్వం,ఆర్ టి సి అధికారులు బస్సు సర్వీస్ ను పునః రుద్ధరణ చేపట్టాలని అన్నారు. స్థానిక సమస్యలు పరిష్కారం కోసం సిపిఎం చేపట్టిన ప్రజా చైతన్య యాత్రలను జయప్రదం చేయాలనీ అన్నారు. ఈ యాత్రలో సిపిఎం నాయకులు పోలోజు నాగేశ్వరావు, చంద్రు బుల్లెమ్మ, కె భీమరాజు, ఎస్ సాయి కృష్ణ, శివ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు...

# విద్యుత్ భారాలపై చిత్తశుద్ధితో వ్యవహరించాలి



కడప : పలనాడు జ్యోతి: విద్యుత్ భారాలపై కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో వ్యవహరించాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు విజయ జ్యోతి అన్నారు. మంగళవారం కడప జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. ఏ.పీ. ట్రాన్స్ కోకు 2014–19 కాలానికి సంబంధించి రూ.1050 కోట్లకు పైగా మిగులు వచ్చింది. ఆ మేరకు ట్రూ డౌన్ ద్వారా వినియోగదారులకు చార్జీలు తగ్గించబోతున్నట్లు మీడియాలో కథనాలు వచ్చాయి అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత విద్యుత్ చార్జీలు తగ్గించకపోగా రూ.15,485 కోట్లు అదనంగా సర్దుబాటు చార్జీల భారాన్ని ప్రజలపై వేసిందన్నారు. ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే సర్దుబాటు చార్జీలు రద్దు చేయాలి. విద్యుత్ భారం తగ్గించాలని కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేస్తుంది అన్నారు.

కేంద్రం ప్రజలను దోచుకుంటుంది

కేంద్రంలోని మోడీ ప్రభుత్వం ప్రజలను దోచుకుంటుందని కాంగ్రెస్ అధ్యక్షురాలు విజయ జ్యోతి విమర్శించారు. ముడి చమురు ధరలు తగ్గుముఖం పట్టినప్పటికీ దాని ప్రయోజనాలు ప్రజలకు చేరవేయడం లేదంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. పెరుగుతున్న ద్రవ్యోల్బణం కారణంగా ప్రజలు కన్నీరు పెట్టుకుంటున్నారు. ఇంకా ఈ దోపిడీ ఎంత కాలం కొనసాగుతుంది అని విజయ జ్యోతి ప్రశ్నించారు.

# పి జి ఎల్ ఎల్ ఎం, బి ఫార్మసీ, బి టెక్ ఫలితాలు విడుదల

మచిలీపట్నం :పలనాడు జ్యోతి: కృష్ణా విశ్వవిద్యాలయ పరిధిలో అనుబంధ కళాశాలలకు సంబంధించి పి జి, ఎల్ ఎల్ ఎం నాలుగవ సెమిస్టర్ , బిఫార్మసీ మూడవ సెమిస్టర్, బి టెక్ మొదటి సెమిస్టర్ ఫలితాలను మంగళవారం విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య కె రాంజీ విడుదల చేయడం జరిగిందని పరీక్షల నియంత్రణాధికారి డా పి.వీర బ్రహ్మచారి తెలియజేశారు. పీజీ ఎల్ ఎల్ ఎం నాలుగవ సెమిస్టర్ 95.24 శాతం, బి ఫార్మసీ మూడవ సెమిస్టర్ 92.34 శాతం, బి టెక్ మొదటి సెమిస్టర్ 68.31 శాతం ఉత్తీర్ణత సాధించారని వీర బ్రహ్మచారి తెలియజేశారు. పునఃమూల్యాంకనం కొరకు దరఖాస్తు చేసుకొనేవారు మార్చ్ 24. 2025 వరకు వెబ్సైట్ లో సూచించిన రుసుమును చెల్లించి దరఖాస్తు చేసుకొనవచ్చని పునః మూల్యాంకన పూర్తివివరాలను వెబ్సైట్ (www.kru.ac.in ) పొందుపరచినట్లు పరీక్షల నియంత్రణాధికారి డా .పి.వీర బ్రహ్మచారి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పరీక్ష సిబ్బంది పాల్గొన్నారు.

# వావ్ చీర కట్టులో నీ అంత అందంగా మరెవ్వరు ఉండరేమో..!



హీరోయిన్స్ ను మోడ్రన్ డ్రస్ ల్లో స్కిన్ షో డ్రస్ ల్లోనే చూడాలని అభిమానులు ప్రేక్షకులు కోరుకుంటూ ఉంటారు. స్కిన్ షో చేసే వారికి అవకాశాలు ఎక్కువగా ఉంటాయి.. అంతెందుకు స్కిన్ షో ఎక్కువగా చేసే హీరోయిన్స్ యొక్క ఇన్ స్టా గ్రామ్ పేజ్ కే ఎక్కువ మంది ఫాలోవర్స్ ఉంటారు. అయితే కొద్ది మంది హీరోయిన్స్ చీర కట్టు లో కూడా చూపు తిప్పుకొనివ్వకుండా అందంగా ఉంటారు అంటూ ఇలాంటి ఫోటోలను చూసిన సందర్భంలో అనిపిస్తూ ఉంది. కీర్తి సురేష్ కెరీర్ ఆరంభం నుండే స్కిన్ షో కి దూరంగా ఉంటూ వచ్చింది. స్కిన్ షో చేయని హీరోయిన్స్ కు పెద్దగా ఆఫర్స్ దక్కిన సందర్భాలు ఇండస్ట్రీలో లేవు. ఈ మధ్య కాలంలో హీరోయిన్ అంటే మినిమం నడుము నాభి తొడలు చూపించాల్సిందే. కానీ కీర్తి సురేష్ మాత్రం వాటికి దూరంగా ఉంటూ ఇలా పద్దతైన చీర కట్టులోనే కనిపిస్తూ వచ్చింది. చీర కట్టు లో కనీసం నడుము అందం కూడా చూపించకుండా ఇంత అందంగా కనిపించగల హీరోయిన్ కీర్తి సురేష్ తప్ప మరెవ్వరు ఉండరేమో అంటూ అభిమానులు మాట్లాడుకుంటూ ఉన్నారు. ముద్దుగుమ్మ కీర్తి సురేష్ ఎరుపు చీరలో మెరిసి పోతుంది అంటూ అభిమానులు తెగ లైక్ చేస్తున్నారు. అందాలు ఆరబోయడం కంటే ఇలా చీర కట్టులో పద్దతైన అమ్మాయిగా నే కీర్తి సురేష్ ను చూడాలని తాము కోరుకుంటున్నాం అంటూ అభిమానులు కామెంట్స్ చేస్తున్నారు. మహానటి సినిమా తర్వాత పాన్ ఇండియా రేంజ్ లో గుర్తింపు దక్కించుకున్న ముద్దుగుమ్మ కీర్తి సురేష్ సర్కారు వారి పాట సినిమాలో కాస్త స్కిన్ షో చేసేందుకు ప్రయత్నించింది. ముందు ముందు మరింతగా స్కిన్ షో చేస్తుందా అనేది చూడాలి.

# జీరో సైజ్ నడుముతో మతి పోగొడుతోంది బాబోయ్



పదేళ్ల క్రితం వచ్చిన లవ్లీ సినిమా తో తెలుగు ప్రేక్షకులకు పరిచయం అయిన ముద్దుగుమ్మ శాన్వి శ్రీవాస్తవ. ఈ అమ్మడు మొదట్లో ఒకటి రెండు సక్సెస్ లు దక్కించుకున్నా ఆ తర్వాత మాత్రం అదృష్టం కలిసి రాకపోవడంతో ఫెయిల్యూర్ లను చవి చూడాల్సి వచ్చింది. ఫెయిల్యూర్స్ వల్ల ముద్దుగుమ్మ శాన్వి శ్రీవాస్తవ కొన్నాళ్ల పాటు కనిపించకుండా పోయింది. తిరిగి సినిమా ఇండస్ట్రీలో పాగా వేసేందుకు తీవ్రంగా ప్రయత్నాలు చేస్తోంది. పదేళ్ల క్రితం లవ్లీ సినిమాలో ఎలా అయితే కనిపించిందో ఇప్పుడు కూడా అంతే ఫ్రెష్ ఫేస్ తో అందంగా కనిపిస్తుంది అంటూ ఈ ఫోటోలు చూస్తూ ఉంటే అనిపిస్తుంది. అందాల విందు విషయంలో ఈ అమ్మడు ముందు ఉంటుంది అనడంలో సందేహం లేదు. తాజాగా ఇన్ స్టా లో ఈమె షేర్ చేసిన ఈ ఫోటో అందరి హృదయాలను దోచుకుంటుంది అనడంలో సందేహం లేదు. కనిపించని కనిపించకుండా ఉన్న నడుము అందంను ఈమె చూపించింది. జీరో సైజ్ నడుముకు ప్రత్యక్ష సాక్ష్యం అన్నట్లుగా చాలా మంది ఈమె నడుముకు కామెంట్స్ చేస్తున్నారు. ఇండస్ట్రీలో అడుగు పెట్టి పదేళ్లు అయినా కూడా ఇంత అందంగా కనిపిస్తున్న శాన్వి శ్రీవాస్తవ కి యంగ్ హీరోలు ఇప్పటికైనా అవకాశం ఇవ్వాలంటూ ఆమె అభిమానులు కోరుకుంటున్నారు. సినిమాలతో సక్సెస్ అవ్వలేక పోతున్న శాన్వి ఇలా ఇన్ స్టా ఫోటోలతో అందరి దృష్టిని ఆకర్షిస్తుంది. ఇలా అయిన మళ్లీ సినిమాల్లో ఈమెకు ఆఫర్స్ రావాలని ఆశిస్తున్నారు. కేవలం సినిమాల్లోనే కాకుండా ఈమె సిరీస్ ల్లో కూడా నటిస్తే బాగుంటుందనే అభిప్రాయం ను కొందరు వ్యక్తం చేస్తున్నారు.

# ఆదిపురుష్ బ్యూటీ చీర కట్టులో 'షో' అదుర్స్



తెలుగు లో చాలా సంవత్సరాల క్రితమే ఒక సినిమా లో నటించిన ముద్దుగుమ్మ కృతి సనన్ మళ్లీ ఇన్నాళ్లకు తెలుగు హీరో ప్రభాస్ తో కలిసి ఆదిపురుష్ సినిమా లో నటిస్తున్న విషయం తెల్సిందే. ఈ అమ్మడు ప్రస్తుతం బాలీవుడ్ లో స్టార్ హీరోయిన్ గా దూసుకు పోతుంది. స్టార్ హీరోలకు ఈమె మోస్ట్ వాంటెడ్. భాష ఏదైనా అందరూ హీరోయిన్స్ సోషల్ మీడియాలో ముఖ్యంగా ఇన్ స్టా లో అందాల ఆరబోత చేయడం కామన్ గా మారింది. బాలీవుడ్ లో ఎంతో మంది స్టార్ హీరోయిన్స్ తో పోల్చితే కృతి సనన్ అందాల ఆరబోత విషయంలో ఒక అడుగు ముందే ఉంటుంది అనడంలో సందేహం లేదు. కృతి సనన్ స్కిన్ షో చేసినా లేదంటే ఇలా చీర కట్టు లో కనిపించినా కూడా అభిమానులు ఆమెను ఆరాధిస్తూనే ఉంటారు.. అభిమానిస్తూనే ఉంటారు అనడంలో సందేహం లేదు. హీరోయిన్ గా ఈ అమ్మడు ఎంతటి బిజీగా ఉన్నా కూడా ఇలాంటి హాట్ ఫోటో షూట్స్ ను రెగ్యులర్ గా షేర్ చేసి అభిమానులను సంతృప్తి పర్చుతోంది.




# అందాల వేదిక.. నాభి అందాలతో స్టన్నింగ్ లుక్



బాణం అనే సినిమాతో తెలుగు తెరకు పరిచయమైన క్యూట్ హీరోయిన్ వేదిక ఆ తర్వాత తెలుగు తమిళం కన్నడ అని భాషా బేధాలు లేకుండా ప్రతి ఇండస్ట్రీలో కూడా సినిమాలు చేసుకుంటూ వస్తోంది. ఇక ఈ బ్యూటీ మొదట్లో చాలా హెూమ్లీ గా కనిపించినప్పటికీ ఇప్పుడు మాత్రం గ్లామర్ ప్రజెంటేషన్ తో ఆశ్చర్యపరస్తోంది. ఎప్పటికప్పుడు వేదిక సరికొత్త గ్లామరస్ ఫోటోషూట్స్ తో ఆకట్టుకుంటూనే ఉంది. ఇటీవల కాలంలో ఇన్స్టాగ్రామ్ లో అత్యధిక ఫాలోవర్స్ ను సంపాదించుకున్న వారిలో వేదిక కూడా టాప్ లిస్టులో ఉంటుంది అని చెప్పవచ్చు. ఈ బ్యూటీ మొదట్లో పెద్దగా గ్లామరస్ పాత్రల్లో అయితే కనిపించలేదు. ఇప్పుడు మాత్రం ఎలాంటి పాత్ర వచ్చిన సరే చేయడానికి సిద్ధంగా ఉన్నాను అని ఈ ఫోటోషూట్స్ ద్వారా చెప్పుకునే చెబుతోంది. గతంలో వేదిక బికినీ అందాలతో కూడా స్టన్ అయ్యేలా చేసింది. ఇక తెలుగులో ఆమె బాణం తర్వాత మళ్ళీ అలాంటి మంచి సినిమాలో కనిపించింది లేదు. మధ్యలో బాలయ్య బాబుతో అలాగే మరికొన్ని చిన్న సినిమాల్లో నటించింది కానీ అవి ఏమీ వర్కౌట్ కాలేదు. ఇక తమిళంలోనే ఎక్కువగా అవకాశాలు అందుకుంటూ స్టార్ హీరోయిన్ గా గుర్తింపు అందుకోవడానికి ప్రయత్నాలు అయితే చేస్తోంది. రీసెంట్ గా అమ్మడు నడుము అందాలను హైలెట్ చేసిన ఫోటోలను సోషల్ మీడియాలో షేర్ చేసుకుంది. ఇంతకుముందు వేదిక బికినీలో కనిపించినప్పటికీ ఈ నాభి అందాలు మాత్రం అంతకుమించి అనేలా ఉన్నాయి అని ఆమె ఫాలోవర్స్ చాలా పాజిటివ్ గా స్పందిస్తున్నారు. ఏదేమైనా వేదిక మాత్రం గ్లామర్ పాత్రల్లో నటించడానికి ఆసక్తి చూపిస్తోంది. కానీ ఆమె అనుకున్నంత రేంజ్ లో మాత్రం అవకాశాలు రావడం లేదు. ఇక వేదిక ప్రస్తుతం తమిళ సినిమాలు మాత్రమే కాకుండా కన్నడ ఇండస్ట్రీలో కూడా మంచి అవకాశాలు అందుకునే ప్రయత్నం చేస్తుంది. ఇక తెలుగులో కూడా ఈ బ్యూటీకే రవితేజ సినిమాలో అవకాశం వచ్చే ఛాన్స్ ఉన్నట్లుగా కూడా కథనాలు వెలువడుతున్నాయి.

Printed, Published and Owned by Ramisetty srinivasarao, Rajupalem po and MD Guntur district,phone 8555001028,printed at Sri Kanaka Bhargav Off-Set Printters, Main Road, Anjaneya Colony, Reddypalem, Guntur-522009 {A.P)